మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 29.06.2026 | సంపుటి : 01 | సంచిక : 174 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 29.06.2026 | Volume : 01 | Issue :174 | Pages : 12 | Cost : 2/- |



Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph: 9440032006


## ఎస్ఎల్ బీసీ - డిండి ప్రాజెక్టులను

# పూర్తి చేస్తాం

### - మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం

**నల్లగొండలో 'ప్రజా పాలన- ప్రగతి పాలన' సభలో సీఎం రేవంత్ రెడ్డి**

**ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం..బీఆర్ఎస్, బీజేపీకి బహిరంగ సవాల్**

**రూ.1,306 కోట్లతో హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన**

**కనగల్ మండలంలో పైలాన్ ఆవిష్కరణ**



**నల్లగొండ,జూన్ 28:** 'నల్లగొండ జిల్లాకు సాగు నీరందించే ఎస్ఎల్బీసీ–డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నాం' అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కనగల్లో రూ. 1,306 కోట్ల వ్యయంతో హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో చేపట్టనున్న ఆర్అండ్బీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ సమీపంలో మిగతా2లో...

## ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం

- బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు ధన్యవాదాలు
- పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిగికట్టుగా ఎదుర్కొంటున్నాం
- భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్:'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జూన్ 28:** పశ్చిమాసియా సంక్షభంతో ఎదురైన ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన దక్కిందని ప్రధాని మోడీ అన్నారు. ఒక ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను, విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలని తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఆచరణలో పెట్టిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ప్రసారమైన 135వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్ సాధించిన పలు కీలక విజయాలను కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నట్టు ప్రధాని మోడీ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు. తన పిలుపులకు కేవలం మద్దతు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలను బంగారం కొనుగోళ్లు తగ్గించాలని, ఇంధన మిగతా2లో...

## హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం



**హైదరాబాద్, జూన్ 28:** సౌదీ అరేబియాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. దేశంలోని ప్రముఖ తీరప్రాంత పారిశ్రామిక నగరం 'రాస్ తానూరా' సమీపంలో జరిగిన ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో 14 మంది దుర్మరణం పాలయ్యారు. ప్రమాదానికి గురైన సదరు మిగతా2లో...

## తెలంగాణలోనూ వస్తాం

- పార్టీ కార్యాలయాలు.. భవిష్యత్ తరాల కేంద్రాలు: బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ • శంషాబాద్లో బీజేపీ జిల్లా రూరల్ కార్యాలయం ప్రారంభం • మరో ఎనిమిది జిల్లాల్లో వర్చువల్గా ప్రారంభం



**శంషాబాద్, జూన్ 28:** పశ్చిమ బెంగాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన పద్ధతిలోనే తెలంగాణలో కూడా వస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్లో నిర్మించిన రంగారెడ్డి జిల్లా రూరల్ బీజేపీ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. దీంతోపాటు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట్, మెదక్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో పార్టీ జిల్లా కార్యాలయాలను శంషాబాద్ నుంచి వర్చువల్గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాలూ బీజేపీ మయం అయ్యాయని తెలిపారు. పార్టీ కార్యాలయాలు అంటే ఇటుక గోడలు కాదని, అది పార్టీకి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉండి అభివృద్ధిలో కీలకంగా మారాలని సూచించారు. పార్టీ కార్యాలయాలు అంటే భవిష్యత్ తరాల కేంద్రాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అధికారంలోకి మిగతా2లో...



## పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, జూన్ 28:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అడుగుజాడల్లో నడుస్తామని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. పీవీ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పీవీ చిత్ర పటానికి కవిత పూలమాలలేసి మిగతా2లో...

## వెంటనే PRC ని ప్రకటించాలి పెండింగ్ D.A. లను విడుదల చేయాలి

### -- TSUTF రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానంద్ డిమాండ్



**రాజన్న సిరిసిల్ల** జిల్లా కేంద్రం గీతానగర్ ఉన్నత పాఠశాల లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గుండమనేని మహేందర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి డి. సత్యానంద్ మాట్లాడుతూ వెంటనే్ా=జ నివేదికను తెప్పించుకుని ఫిట్మెంట్ ప్రకటించాలని, పెండింగ్ ఐ.ూ.లను విడుదల చేయాలని, పాఠశాలల కుదింపు చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ు KCR హయాంలోని గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని, ఉపాధ్యాయ సంక్షేమాన్ని ఏ విధంగా నిర్లక్ష్యం చేసిన విధంగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తోందని, కేవలం ఒకటో తారీకున వేతనాలు అందజేయడాన్నే గొప్పగా చెప్పుకుంటోందని అన్నారు.ఒకటో తారీకునా వేతనం పొందడం తమ హక్కు అని అన్నారు. ఒకవైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచుకుంటూ పోవడం వల్ల నిత్యవసర ధరలు కొండెక్కుతున్నాయని తద్వారా వేతన జీవుల వెతలు రోజు రోజుకు పెరుగుతున్నాయని అన్నారు. కాబట్టి తక్షణమే పెండింగ్ ఐ.ూ. లను ప్రకటించి, PRC ఫిట్మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలైన CPS రద్దు చేయడం, 317 G.O. బాధితులను సొంత జిల్లాలకు కేటాయించడం తక్షణమే చేపట్టాలని అన్నారు. పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయుటకు, వీజూ, డిప్యూటీ జూ పోస్టులను ప్రమోషన్ల మిగతా2లో...

## రాష్ట్రంలో విస్తారంగా వర్షం

**ఆదివారం 450 ప్రాంతాల్లో కురిసిన వాన**

**నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం**

**వచ్చే మూడ్రోజులు పలు జిల్లాలకు భారీ వర్ష సూచన**



2లో

## బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

- మోడీ భయంతోనే నేవీ రాడర్కు రాష్ట్రం • 2900 ఎకరాల భూమి అప్పగింత
- 12 లక్షల చెట్లు నరికివేత • 2028లో మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి
- వికారాబాద్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో



2లో

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**సోనమ్ వాంగ్చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభం**

**జంతర్ మంతర్ వద్ద నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేసిన ఢిల్లీ పోలీసులు**

**ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ లలో రైతు నాయకుల గృహ నిర్బంధం**

**తొమ్మిదో రోజుకు చేరిన సీజేపీ ఆందోళన**

## ఎస్ఎల్ బీసీ - డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ--దేవరకొండ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన హ్యామ్ రోడ్డు ప్రాజెక్టు పైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6092.37 కిలోమీటర్ల మేర 441 రహదారుల విస్తరణ అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం నల్లగొండ పట్టణంలో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. తర్వాత నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన 'ప్రజాపాలన--ప్రగతిపాలన' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మూసీ నది ప్రక్షాళనను తన జీవిత లక్ష్యంగా తీసుకొని అమలు చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ భవిష్యత్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నల్లగొండ జిల్లా త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. తొలి ఉద్యమంలో మంత్రి పదవిని త్యజించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, మలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ఆమరణ నిరాహార దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య తదితర అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. **ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పుడైనా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన, బీజేపీ కేంద్ర పాలన, కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలన, ఎన్నికల హామీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీకి సవాల్ విసిరారు. గత ప్రభుత్వాలు ఇవ్వని లక్షలాది కొత్త రేషన్ కార్డులను తమ ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. సంవత్సరానికి రూ.16 వేల కోట్ల వ్యయంతో 3.28 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, ఒక్కో లబ్దిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు పేద కుటుంబాలకు మేలు చేస్తున్నాయని అన్నారు. ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. రూ.69 వేల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల్లోకి నెట్టారన్నారు. కట్టిన మూడు సంవత్సరాల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడం గత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఉద్యమ త్యాగాల పేరుతో కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు, అందుకే ప్రజలు వారిని తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. **రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు** రైతు రుణమాఫీ, రైతు భరోసా, పెట్టుబడి సాయం, బోనస్, వరి కొనుగోళ్లతో రైతులకు అండగా నిలిచామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 30 నెలల్లో రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. దేశంలో అత్యధిక వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలవగా, అందులో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యతో పాటు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని అన్నారు. **మూసీ ప్రక్షాళనే తమ జీవిత లక్ష్యం** మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారని, అందుకే దాన్ని శుద్ధి చేసేందుకే తమ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలకు మేలు చేసే ఇలాంటి పథకాలను అడ్డుకోవడం కొన్ని పార్టీలకు అలవాటుగా మారిందని, ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్ష?ళన ఆగదని స్పష్టంచేశారు. ఎస్సీ ఉపవర్గాల వర్గీకరణ, కులగణన వంటి చారిత్రక నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. బలహీన వర్గాలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.కాగా, ముఖ్యమంత్రి పర్యటనలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కనగల్లు మండల మహిళా సర్పంచులకు ఎంట్రీ పాసులు మంజూరు కాక నిరాశతో వెనుదిరిగారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అజ్మీరా లక్ష్మణ్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, బాలు నాయక్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, మదర్‌డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

**వికారాబాద్, జూన్ 28:**బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసి మూసీకి ఉరేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2900 ఎకరాల భూమి అప్పగించిందని తెలిపారు. దీని కోసం 12లక్షల చెట్లు నరికివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని గౌలి కార్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్ష?డు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, సర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేటీఆర్, మెతుకు ఆనంద్ ఎన్నెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ అప్పులు చేశాడని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే చెప్పడం సరైంది కాదన్నారు. అప్పులు చేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్లలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నేవీ రాడర్‌కు భూములు అడిగితే ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీజేపీతో కుమ్మక్కై దామగుండంలో నేవీ రాడర్‌కు భూములిచ్చిందని తెలిపారు.వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో పదివేల ఎకరాలకు నీళ్లు అందించే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. తాము 90శాతం పనులు పూర్తి చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్టును పక్కన పెట్టిందని అన్నారు. కేసులకు కార్యకర్తలు, నాయకులు భయపడవద్దని తెలిపారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలో 284 పోలింగ్ బూత్‌ల్లో పది మందితో 2,840 కమిటీలు వేసుకోవడం మంచి పరిణామమఅన్నారు. వికారాబాద్ వెళ్తున్న క్రమంలో మొయినాబాద్‌లోని తెలంగాణ అమరవీరుడు యాదిరె డ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చా రు. మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గట్టు రామచంద్రరావు, పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, డి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**న్యూఢిల్లీ,జూన్ 28:** వైద్య ప్రవేశ పరీక్ష నీట్‌తో సహా పరీక్షా విధానంలో జరిగిన అవకతవకల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జంతర్‌మం తర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష?ను ప్రారంభించారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) జూన్ 20 నుంచి ఆందోళన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ఆందోళన ఆదివారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. తొలుత వాంగ్‌చుక్, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సీజేపీ ప్రతినిధులు రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అనంతరం జంతర్ మంతర్ వద్దకు చేరుకుని రెండు నిమిషాల మౌనం పాటించిన అనంతరం సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను ప్రారంభించారు. ఆయన దీక్ష?కు మద్దతుగావందలాది మంది యువకులు, విద్యార్థులు జంతర్ మంతర్ వద్దకు చేరుకున్నారు. పలువురు రైతు నాయకులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం సీజేపీ వ్యవస్థాపకులు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ నిరాహార దీక్ష చేపట్టిన సోనమ్ వాంగ్‌చుక్ కు మద్దతు తెలిపేందుకు వస్తున్న ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్‌లకు చెందిన పలువురు రైతు నాయకులను జంతర్ మంతర్ చేరుకోకుండా నిరోధించేందుకు గృహ నిర్బంధంలో ఉంచుతున్నారని ఆరోపించారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం మరువకముందే తాజాగా టెట్ పరీక్ష? పేపర్ లీక్ కారణంగా మహారాష్ట్ర టెట్ పరీక్షను రద్దు చేశారని, ఈ అవకతవకలపై జవాబుదారీతనం కోసం జరుగుతున్న నిరసనలో పాల్గొని మద్దతు తెలపాలని రైతులకు, విద్యార్థులకు, సంఘాలకు దీప్కే విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య కేవలం ఒక పరీక్షకు మాత్రమే పరిమితం కాదని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వాసంపై ఉన్న విస్తృత ఆందోళనలను ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. దేశ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల విశ్వాసంపై తమకున్న తీవ్ర ఆందోళనలను తెలియజేయడమే తమ నిరసన లక్ష్యమని స్పష్టం చేశారు. సోనమ్ వాంగ్‌చుక్ తన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన కొద్దిసేపటికే జంతర్ మంతర్ వద్ద ఢిల్లీ పోలీసులు నీటి, పారిశుధ్య సౌకర్యాలను నిలిపివేశారని అభిజీత్ ఆరోపించారు. ఈ విషయంపై ?అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేసినా నిరసన ప్రదేశంలో ప్రాథమిక సౌకర్యాలను నిలిపివేశారని ఆయన పేర్కొన్నారు.

## సుప్రీం కొలీజియంలో హైదరాబాదీ సీనియర్ న్యాయమూర్తి



**న్యూఢిల్లీ, జూన్ 28:** సుప్రీంకోర్టు కొలీజియంలో న్యాయమూర్తి పిఎస్ నరసింహ సభ్యులు కానున్నారు. ఆదివారం జస్టిస్ జెకె మహేశ్వరి రిటైర్మెంట్‌తో కొలీజియంలో సభ్యులుగా సుప్రీంకోర్టులో ఐదవ సీనియర్ న్యాయమూర్తి నరసింహకు అవకాశం దక్కింది. ఈ బాధ్యతల్లో ఆయన 2028 మే 2వ తేదీ వరకూ ఉంటారని సుప్రీంకోర్టు అధికారిక కార్యాలయ వర్గాలు ఆదివారం తమ ప్రకటనలో తెలిపాయి.ఇప్పటి మార్పుల తరువాత కొలీజియంలో ఇకపై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎంఎం సుంద్రేష్‌తో పాటు జస్టిస్ పిఎస్ నరసింహ కూడా తాజాగా చేరుతారు. కొలీజియంలో సభ్యుడు అయ్యే న్యాయమూర్తి నరసింహ 1963 మే మూడున హైదరాబాద్‌లో జన్మించారు. విద్యాభ్యాసం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది, నిజాం కాలేజీ విద్యార్థి అయిన నరసింహ ఢిల్లీ యూనివర్శిటీలో 1988లో క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు.

## ప్రజల సహకారం దేశ ఐక్యతకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగాన్ని నియంత్రించాలని చేసిన విజ్ఞప్తులకు దేశ ప్రజలు సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్‌పూలింగ్, ఇంధన పొదుపు, విదేశీ ప్రయాణాల తగ్గింపు వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి మేలు చేస్తున్నాయన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇచ్చిన సూచనలకు ప్రజలు సహకరించడం దేశ ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే దేశం ఇలాంటి సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ప్రధాని మోడీ అన్నారు. దేశ భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2026 తొలి ఆరు నెలలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో... ఈ కాలంలో భారత్ అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ రంగంలో వచ్చిన పురోగతి దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన వివరించారు. స్వదేశీ ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత, బలమైన రక్షణ వ్యవస్థలతో భారత్ త్వరితగతిన ఆత్మనిర్భరత వైపు దూసుకుపోతోందని స్పష్టం చేశారు. ఇక ఇటీవల జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా 2,500కు పైగా ప్రదేశాల్లో వివిధ యోగా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. నలంద విశ్వవిద్యాలయం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రధాని ప్రశంసించారు.

## హెలికాప్టర్ కూలి 14 మంది దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

హెలికాప్టర్.. ప్రపంచంలోనే అతిపెద్ద సౌదీ చమురు దిగ్గజ సంస్థ అయిన 'సౌదీ అరామ్కో' కు చెందినదిగా అధికారిక వర్గాలు ధృవీకరించాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## తెలంగాణలోనూ వస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రావడానికి పార్టీ కార్యకర్తలు, శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశ్రాంతి విరామం లేకుండా రానున్న రోజుల్లో భోగాలను పక్కనపెట్టి త్యాగాలు చేసి పార్టీని అధికారంలో తీసుకురావడానికి రాష్ట్ర కమిటీ కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, రంగారెడ్డి జిల్లా రూరల్ పార్టీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, బొక్క నరసింహారెడ్డి, చింతల నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీ అడుగుజాడల్లో నడుస్తాం: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించారు. తెలంగాణ నుంచి ప్రధానిగా ఎన్నికైన పీవీ ఇక్కడి ప్రజల స్వాభిమానాన్ని ఢిల్లీలో చాటారని కవిత ఈ సందర్భంగా కొనియాడారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతను, గౌరవాన్ని ఏనాడూ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అభిమానులుగా కాంగ్రెస్ పార్టీని ఎన్నటికీ తాము క్షమించబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా 41లక్షల మంది చిన్నారులకు 22వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు, 900 ట్రాన్సిట్ పాయింట్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ పోలియో కార్యక్రమంలో 52 లక్షలకు పైగా వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 5 లక్షలకు పైగా ఉన్న చిన్నారుల కోసం 2,800 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలియో లేదనే భావన మనలో ఉండకూడదనీ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్ర మంలో చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వల్ల కలిగే నష్టాలు, అలాగే అంగ వైకల్యంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బంది మూడు రోజులు పర్యటించి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ, చైల్డ్ హెల్త్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయ నిర్మల, హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీధర్, డిప్యూటీ డీఎంఅం డ్‌హెచ్‌ఓ డాక్టర్ సాయిబాబా, డాక్టర్ సంధ్య పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విస్తారంగా వర్షం

**హైదరాబాద్, జూన్ 28:** రాష్ట్రంలో ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు 450 రెయిన్‌గేజ్ సెంటర్ల పరిధిలో వర్షపాతం నమోదైంది. ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. నిజామాబాద్, జగిత్యాల, ఖమ్మం, ములుగు, జనగామ జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షం కురిసింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతలలో అత్యధికంగా 8 సెంటీమీటర్ల భారీ వర్షం నమోదైంది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిర్మల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో, మంగళవారం ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, బుధవారం నాడు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షం పడే సూచనలున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలున్నాయి.

## వెంటనే PRC ని ప్రకటించాలి

ద్వారా భర్తీ చేయాలని, గురుకుల, మోడల్ స్కూల్, ఖ+దీఎ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు చాలా ఏళ్లుగా పేరుకుపోయాయని తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఊరు, ప్రతి తండా, గూడెం లలో స్కూల్ ఉండడం నా ధ్యేయం అని ముఖ్యమంత్రిగా ప్రకటించిన విషయాన్ని మరిచి స్కూల్స్ సంఖ్యను కుదిస్తామని రేవంత్ రెడ్డి గారు అనడం సమంజసం కాదని అన్నారు.మరొక అతిథి రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్స్ కి సబ్జెక్టుల వారీగా ప్రత్యేక ఎజు ని నిర్వహించి, అర్హత మార్కులను కుదించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన మెమో నెంబర్ 57 ప్రకారం 2004 సెప్టెంబర్ కు ముందు నియామకం అయిన 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆగస్టు నెలలో బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, దీజ వెల్ఫేర్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ అఎహ్ ఖఎశ్రీవ మార్చాలని అన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. KGBV, URS పాఠశాలల్లో పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మునుముందు ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ ,జిల్లా అధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, మీూఖీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి శ్రీనివాస్ ,జిల్లా కార్యదర్శులు గుగులోత్ తిరుపతి,గాలిపెల్లి సంతోష్, తుమ్మనపల్లి నరేష్,,అరవింద్,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతనికి ప్రజలు సహకరించాలి... సర్పంచ్

- కార్యక్రమంలో పాల్గొన్నా ఉప్పుసాక,.. గ్రామపంచాయతీ సర్పంచ్ వరస.మంగమ్మ , ఉపసర్పంచ్ పోదెం.సుధాకర్






**బూర్గంపహాడు మండలం (మనప్రజావాణి) జూన్28,.** ఉప్పుసాక గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమం విజయవంతంగా కృషి చేయాలని సర్పంచ్ వరస.మంగమ్మ గ్రామ ప్రజలను కోరారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో వ్యాధి నిర్మూలనలో గ్రామంలో ఒక్క చిన్నారికి కూడా పోలియో చుక్కలు వేయించకుండా ఉండకూడదన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతయుతంగా ఉండాలన్నారు.రెండు చుక్కల పోలియో మందు ప్రతి చిన్నారికి ఆరోగ్యా భరోసా అని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాయం.వెంకటశ్వర్లు, వార్డు సభ్యులు కోరస.వెంకటేశ్వర్లు, బూర్గంపహాడ్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస. లక్షమయ్య,నాయకలు కొరస. వెంకటేశ్వర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఉధృతం పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ -2026

- నిండు జీవితానికి రెండు చుక్కలు......
- మోతే మండలం లోని పలు గ్రామాలలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం...



**ప్రజావాణి మోతే జూన్ 28:** మామిళ్లగూడెం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నివారణ కోసం రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్‌ను అందించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. అలాగే బూత్‌కు రాలేని చిన్నారుల కోసం ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు అందించారు.వైద్య సిబ్బంది మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డా ॥బిందు , ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ సర్పంచ్ కొరివి వీరాస్వామి నాగమణి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పోలియోని అంతమొందించి పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దాం

- పోలియో కేంద్రాలు పరిశీలిస్తూ, చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన
- ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ ( ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డివిజన్ శాంతి నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన పల్స్ పోలియో పలు కాలనీ లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శించి మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 5సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పకుండ రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. తద్వారా పోలియోను అంతమోదించి పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దామని పేర్కొన్న ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎస్ సి సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ తుమ్మల దేవి రెడ్డి ,అల్వాల భాస్కర్, × కట్టపల్లి విజయ్ కుమార్ గుప్తా,జనగాం రామకృష్ణ, అలుగుల అనిల్ కుమార్, కుషాంగాల్లా సతీష్,సతీష్,మహిళ నాయకులు రూతమ్మ ,మహిళ అధ్యక్షులు రేణుక , కవిత ,నతదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న ప్రసాద్‌కు అండగా నిలిచిన తోటి కార్మికులు

- మానవత్వాన్ని చాటుకున్న ఓసిపి త్రి వి9 కంపెనీ రిలే బి కార్మికులు.
- దుబ్బపల్లెలో రూ.16 వేల ఆర్థిక సహాయం అందజేత.
- సహాయం అందుకుని కన్నీటి పర్యంతమైన ప్రసాద్ కుటుంబ సభ్యులు.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 28** రామగిరి మండలం దుబ్బపల్లె గ్రామానికి చెందిన ప్రసాద్ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడు తుండగా స్పందించి సాటి మనిషి కష్టంలో ఉన్నప్పుడు అండగా నిలబడటమే నిజమైన మానవత్వమని మరోసారి నిరూపించారు ఓసిపి త్రి ఫేస్ టూ వి9 కంపెనీ రిలే బి కార్మికులు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సహచర కార్మికుడు ప్రసాద్‌కు దుబ్బపల్లె గ్రామంలో కలిసి రూ. 16 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉండగా,తోటి కార్మికులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి అతని కుటుంబానికి ఆర్థికంగా చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ....ప్రసాద్ తొందరగా కోలుకోవాలని అన్నారు. కష్ట సమయంలో ఒకరికొకరు అండగా నిలబడటం,ధైర్యాన్ని ఇవ్వడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.అనుకోని సమయంలో తమ కుటుంబానికి సహాయం అందించిన తోటి కార్మికుల ఉదారత చూసి ప్రసాద్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తోటి మనిషి బాధను తమ బాధగా భావించి ముందుకొచ్చిన వి9 కంపెనీ రిలే బి కార్మికుల సేవాభావం, మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తోందని స్థానికులు ప్రశంసించారు.ఇలాంటి సహాయ సహకారాలు సమాజంలో ఐక్యతా భావాన్ని మరింత బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు.

# ప్రతి చుక్క.. ప్రతి చిన్నారికి రక్షణ

- పోలియో రహిత తెలంగాణే లక్ష్యం
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 28:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత తెలంగాణ నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.పోలియో నివారణకు రెండు చుక్కలే జీవితాంతం రక్షణ కల్పిస్తాయని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో గుర్తింపు పొందిందని తెలిపారు. ప్రస్తుతం 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా విస్తరిస్తున్నామని, త్వరలోనే ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రమోద్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఫ్రసూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, కౌన్సిలర్ కొట్టే స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహితంగా చేయడం లో తల్లి దండ్రులదే కీలక పాత్ర

- ఉప్పల్‌లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- బండారి లక్ష్మారెడ్డి




**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 28 (ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు ఉప్పల్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టడంలో ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి (డి ఎమ్ ఎచ్ ఓ )డాక్టర్ ఉమా గౌరీ మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య అధికారి డా సౌశిల్య రాణి వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా కదలాలి

- హాజరుకానున్న బీసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 28** రాష్ట్రంలో, దేశంలో బీసీల హక్కుల సాధన కోసం బహుజన వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష పిలుపునిచ్చారు.జూన్ 29న ఉదయం 11 గంటలకు పెద్దపల్లిలోని ఆర్యవైశ్య భవనంలో బీసీల ఆత్మీయ సమావేశం (మీట్ అండ్ గ్రీట్) నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి బీసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని వెల్లడించారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, దేశ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీలందరూ తమ హక్కులు, రిజర్వేషన్ల సమర్థవంతమైన అమలు, విద్యావంతులైన యువతకు ఉపాధి అవకాశాల కోసం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు ఉన్న తరహాలో బీసీలకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాలు లేకపోవడం వల్ల అగ్రవర్ణాల దాడులు, వేధింపులు పెరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల్లో ఇటీవల జరిగిన ఘటనలు ఇందుకు ఉదాహరణలని పేర్కొన్నారు.రేపు నిర్వహించే సమావేశానికి బీసీ యువత, ప్రజాప్రతినిధులు, నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై తమ ప్రాంతాల సమస్యలను జాజుల శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని ఆమె కోరారు. జాతీయ స్థాయిలో బీసీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ సమావేశం ఒక వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ మీడియా సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, నాయకులు బిక్షపతి, కె. రమేష్, కలవేణి రవి, ఆసరి రాజయ్య, అబ్దుల్ మాలిక్, శ్రావణ్, అజీమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయుడి అనుగ్రహంతో కరవు పోవాలి

- నంగునూరులో భక్తాంజనేయ పునః ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్ రావు






**నంగునూరు, జూన్ 28:** ఆంజనేయ స్వామి అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం జరిగిన శ్రీభక్తాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో కరువు ఏర్పడుతుందని అంటున్నారని చెప్పారు. ఆంజనేయ స్వామి అనుగ్రహించి కరువును నివారించి వర్షాలు సమృద్ధిగా కురిపించాలని ప్రార్థించారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. వేయి సంవత్సరాల కిందట రాష్ట్రకూటుల కాలంలో నిర్మించిన భక్తాంజనేయ స్వామి దేవాలయ పునః ప్రతిష్ఠా కార్యక్రమం జరగడం సంతోషకరమని చెప్పారు. స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. స్వామి వారి అనుగ్రహతో భవిష్యత్తులో నంగునూరు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ప్రముఖ వేద పండితుడు జనమంచి సీతారామ శర్మ, పూజారి రామాచారి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి హరీశ్ రావుకు వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సనాదుల బాలపోచయ్య, ఉప సర్పంచి కోల శ్రీధర్ గౌడ్, నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, రేకులపల్లి వెంకట్ రెడ్డి సిరికొండ మణి, తుమ్మకోల్ మహేందర్ రెడ్డి, రచ్చ సిద్దు చింతల రాంరెడ్డి, ఉల్లి చిన్న మల్లయ్య, గౌరవమైన స్వామి, అప్పిసు నర్సింలు, దేవులపల్లి కనకయ్య, కొండిల రాజు, దేవులపల్లి రాజేందర్,పాపి గాని నరేష్, దేవులపల్లి ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

● ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు





**ప్రజావాణి వేములవాడ టౌన్ 28 జూన్ 2026**వేములవాడ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా నేడు 391 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్నామని తెలిపారు. పోలియో మహమ్మారి బారిన పడకుండా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నేడు పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారుల కోసం ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన కుటుంబాల పిల్లలను కూడా గుర్తించి పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. హైరిస్క్ ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి అక్కడ కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజా ప్రతినిధులు సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేలా అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైద్య ఆరోగ్యశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని, పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకు కొత్త ఆసుపత్రుల నిర్మాణం, జిల్లా ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్ఓసీల ద్వారా అనేక మంది పేదలకు ప్రాణాంతక వ్యాధుల చికిత్స అందిస్తున్నామని, అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేసి పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైద్య అధికారులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో పకడ్బందీగా పోలియో చుక్కల కార్యక్రమం

● పోలియో చుక్కల కార్యక్రమానికి విశేష స్పందన










**మంథని నియోజక వర్గం, జూన్ 28, ప్రజావాణి:** ఆదివారం మంథని నియోజకవర్గం వ్యాప్తంగా నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పోలియో బూత్ డే 0–5 కు అధికల యంత్రాంగం విస్తృత ఏర్పాటు చేశారు. మంథని బస్ స్టేషన్ లో పోలియో బూత్ డే సందర్భంగా 0–5 ఏళ్ల చిన్నారులందరికీ తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని పలు బూత్ సెంటర్లలో పోలియో కార్యక్రమాన్ని బందీగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## "కౌంటర్ మొదలైతే... రీకౌంటర్ చరిత్ర అవుతుంది"

● సవాల్ చేస్తే సమాధానం తప్పదు



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 28సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అభివృద్ధి పనులను బిఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారు అని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు ఖండిస్తు బి ఆర్ ఎస్ నాయకులు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశం లో మున్సిపల్ కౌన్సిలర్ నాగ రత్నం గౌడ్ తాలుక లక్ష్మణ్ చాపల వెంకటేశం మాట్లాడుతూ మా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ఎన్నడూ అడ్డుకోలేదు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న భారీ వాహనాలను జెసిబి లను అడ్డుకుంటే కాంగ్రెస్ పార్టీ వారికీ అభివృద్ధి అడ్డుకున్నట్టు కనపడుతుంది. కాంగ్రెస్ నేతలు మీ ఇష్టం వచ్చినట్టు ఖబర్దార్ అని బెదిరింపు మాటలు మాట్లాడితే ఇక్కడ ఎవ్వరు భయపడరు మీ ప్రభుత్వం అభివృద్ధి పనులు పూర్తి చేసే వరకు ప్రశ్నిస్తూనే వుంటాం గుమ్మడి కాయ దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు కాంగ్రెస్ నాయకుల వ్యవహారం వుంది. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలు అడ్డుకుంటే వీళ్ళు మమ్మల్ని అభివృద్ధి పనులు అడ్డుకుంటూన్నాం అనడం విడ్డూరంగా ఉందని అన్నారు మేము ప్రభుత్వానికి మరియు మీ కాంగ్రెస్ నేతలకు సంబందించిన వారి పనుల దగ్గరికీ మీరు చేపట్టే ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలకు ఎన్నడూ అడ్డుపడలేదు అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మట్టి సరఫరాను అడ్డుకుంటే కాంట్రాక్టర్లతో కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కై మా బి ఆర్ ఎస్ పార్టీ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. అనుమతులు లేకుండా జరుగుతున్న మట్టి తవ్వకాలు మరియు రవాణా చేస్తున్న వాహనాలు రెవెన్యూ అధికారులు మరియు పోలీస్ అధికారులకు అప్పగించడం జరిగింది. కస్టడీలో ఉన్న వాహనాలను రాత్రికి రాత్రి విడిపించడం విడ్డూరంగా ఉందన్నారు రెవెన్యూ అధికారులు మరియు పోలీస్ అధికారుల మీద కూడ అనుమానం వస్తుంది. అక్రమదారులకు వంత ఆడుతున్నట్లు వుంది ప్రభుత్వానికి సంబంధించిన ఏ అభివృద్ధి పనికి అయిన ప్రతి ఒక్క మెటీరియల్ సంబంధించి ప్రభుత్వం ద్వార కాంట్రాక్టరుకు డబ్బులు లభిస్తాయి అనేది యదార్థం అభివృద్ధి పనుల కోసం కావాలసిన మట్టి కొరకు సంబంధిత మైనింగ్ శాఖ ద్వార గానీ రెవెన్యూ శాఖ ద్వారా గాని అనుమతులు తీసుకొని దానికి సంబంధిన డబ్బును ప్రభుత్వానికి చెల్లించాలి కానీ అలా కాకుండా కాంట్రాక్టర్లు కాంగ్రెస్ నాయకుల తో కుమ్మక్కై అక్రమ మట్టి రవాణా చేస్తున్నట్లు కనిపిస్తుంది ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నట్టు వుంది అక్రమ మట్టి రవాణా దారులను కాంగ్రెస్ నేతలు అడ్డుకొనకుండ అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న బి ఆర్ ఎస్ పార్టీ వారిపై నిందలు వేయడం ఎంత వరకు సబబు మీ కాంగ్రెస్ నాయకులూ అనుకున్నట్లు ఎక్కడ అక్రమ మట్టి రవాణా జరగకుంటే అందొల్ లో కొన్ని ప్రాంతాల్లో డంపు చేసిన మొరం కుప్పలు ఎవరివి వాటిపైన సంబంధిత అధికారులు విచారణ జరిపి అక్రమ మట్టి నిల్వలు స్వాధీనం చేసుకోవాలి అని డిమాండ్ చేస్తూన్నాం మా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడూ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధిని అడ్డుకొం మీరు చేసే అభివృద్ధికి మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ హామలు చేసే వరకు ప్రశ్నిస్తూనే వుంటాం అనీ అన్నారు ఈ సమావేశం లో బి ఆర్ ఎస్ నాయకులు పేందా గోపాల్, పల్లే వెంకట రమణ, రఫిక్, ఇమ్రాన్ ఖాన్, దాసరి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బూడిద రాజు





**మంథని నియోజక వర్గం, జూన్ 28, ప్రజావాణి :** మంథని పట్టణంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించిన డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కమిటీని ప్రకటించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు తంగళ్లపల్లి అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, కార్య నిర్వాహక అధ్యక్షుడు ధార మధు ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ప్రజావాణి దినపత్రిక మంథని ప్రతినిధి, మంథని మండలం దుబ్బపల్లి గ్రామానికి చెందిన బూడిద రాజును డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ నియామకంపై పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ బూడిద రాజుకు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తానని బూడిద రాజు పేర్కొన్నారు.

## స్వర్ణగిరిలో సరయు మ్యూజిక్ అకాడమీ వారి 'వీణానాదం'...

● 150 మంది వీణా కళాకారుల చే వీణానాధమృతం





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 28**ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్ర మైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం రోజు స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా స్వామివారి కల్యాణ మండపంలో స్వామివారి కళ్యాణం ముగిసిన అనంతరం శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సరయు మ్యూజికల్ అకాడమీ వారు నిర్వహించిన వీణా నాధమృతం భక్తులను అత్యంత ఆధ్యాత్మిక ఆనందంలో ముంచేసింది. సుమారు 150 మంది వీణా కళాకారులు ఏకకాలంలో వీణాలలోని తీగలను మీటుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి దివ్య సామూహిక స్వరార్చనను సమర్పించడం జరిగింది. అన్నమాచార్య కీర్తనలు , దివ్య కీర్తనాలతో మార్మోగిన మానేపల్లి హిల్స్. ఈ సంగీత సేవను తిలకించిన భక్తులు స్వామివారి అనుగ్రహాన్ని పొందగా వీణానాదంతో కళ్యాణ మండపం భక్తి రసంతో నిండిపోయింది. ఈ సందర్భంగా స్వర్ణగిరి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చైర్మన్ మానేపల్లి మురళీ కృష్ణ సంగీత సంగీత కళాకారులను శాలువాల తో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## చెరువుని తలపిస్తున్న మామిళ్ళగూడెం ప్రధాన రహదారి..

● ఇరువైపుల డ్రైనేజీ వ్యవస్థ లేక చిన్న వర్షానికే నిలిచిన నీరు......



**ప్రజావాణి మోతే జూన్ 28:**మామిళ్ళగూడెం గ్రామం నుండి తుమ్మలపల్లి, కొత్తగూడెం గ్రామాలకు వెళ్ళడానికి ప్రధాన రహదారి ఇది. కొద్దిపాటి వర్షం వచ్చిన డ్రైనేజి వ్యవస్థ పూడ్చడం ద్వారా ఏర్పడిన సమస్య, ఇలా నీరు నిలవడం ద్వారా సీసీ రోడ్ త్వరగా పాడవుతున్నదని, అధికారులకు ఎన్నిసార్లు విన్నపించుకున్నా సమస్యకు పరిస్కారం చూపడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపవలసిందిగా గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ధర్మతేజ



**ప్రజావాణి, బీర్కూర్:** బీర్కూర్ మండల కేంద్రంలోని 7వ వార్డులో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మతేజ పాల్గొని 0--5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధి వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, అంగన్వాడీ టీచర్ శివజ్యోతి, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించండి: గూడెం మహిపాల్ రెడ్డి

● కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకులు మాద్రి పృద్విరాజ్





**పటాన్‌చెరు, జూన్ 28(ప్రజావాణి):** పటాన్‌చెరు పట్టణంలోని పాత జీహెచ్ఎంసీ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎం.డీ.ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, అశోక్ కుమార్ ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై కళాజాత ప్రదర్శన



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 28:**పల్స్ పోలియో కార్యక్రమంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాంజలి రాజేశ్ బృందం ఆధ్వర్యంలో నంగునూరు మండలం కొండంరాజుపల్లిలో ఆదివారం కళాజాత నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాలు, సమాచార పౌర సంబంధాల శాఖ ఏడి సూచనల మేరకు ఈ కళాజాత కార్యక్రమం నిర్వహించినట్లు కళాంజలి రాజేశ్ తెలిపారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో చుక్కల ప్రాముఖ్యత, బడి బాట, ప్రజా పాలనపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన వంటి సామాజిక అంశాలపై పాటలు, నాటికల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చిన్నారులందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కళాకారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ బాయి, కళాకారులు కళాంజలి రాజేశ్, దీకొండ భాస్కర్, ముదిగొండ నర్సింలు, పుల్లూరు యాదగిరి, వీరబత్తిని వెంకటేశ్(వి.వి.కన్న), మోతె బాబు, సడిమెల రాజమణి, బండ మంజుల, ఎల్లగారి శేఖర్, ఏర్పుల నర్సయ్య పాల్గొన్నారు.

## సిరిపురం గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ గోదారి లక్ష్మి మహేందర్.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం సిరిపురం గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధుల క్రింద 5 లక్షల రూపాయలు మంజూరైన సందర్భంగా ఈరోజు సిరిపురం గ్రామంలో సిసి రోడ్డు పనులు సర్పంచ్ గోదారి లక్ష్మీ మహేందర్ ప్రారంభించారు సిరిపురం గ్రామానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు సిరిపురం గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు



# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్ రావు



ప్రజావాణి,నంగునూరు, జూన్ 28:పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సూచించారు. నంగునూరులో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు పాల్గొన్నారు. స్థానిక పోలియో కేంద్రాన్ని సందర్శించిన హరీశ్ రావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా పోలియో నిర్మూలనలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాయినిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ గుండు రామాంజి గౌడ్



గరిడేపల్లి ప్రజావాణి జూన్ 28 గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ గుండు రామాంజిగౌడ్ ప్రారంభించి మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలి. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. ప్రజల్లో పోలియోపై పూర్తి అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ ఆరోగ్య శాఖ చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.రాయినిగూడెం ప్రతి బూత్‌లో పోలియో చుక్కలు అందుబాటులో ఉన్నాయని, అర్హులైన ప్రతి ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఉప సర్పంచ్ నాగరాజు మాజీ సర్పంచ్ కడప దేవదానం డాక్టర్ జుట్టుకొండ సుష్మ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పీహెచ్ ఎన్ రంగమ్మ ఏఎన్‌ఎం సరస్వతి ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాగయ్యపల్లిలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

- ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి -- సర్పంచ్ చింతపంటి మల్లేశం



ప్రజావాణి వేములవాడ టౌన్ 28 జూన్ 2026 రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లి గ్రామపంచాయతీలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చింతపంటి మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చింతపంటి మల్లేశం మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. గ్రామంలోని ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.పోలియో చుక్కలు పిల్లల ఆరోగ్య రక్షణకు ఎంతో కీలకమని, రెండు చుక్కలు వేయించడం ద్వారా జీవితాంతం పోలియో బారిన పడకుండా కాపాడవచ్చని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి అవగాహన కల్పిస్తూ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పొనుగోడు గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ కటకం వేణు



గరిడేపల్లి ప్రజావాణి జూన్ 28గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కటకం వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని అన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని అర్హులైన సున్నా నుండి-ఐదు సంవత్సరాల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించేలా ప్రజలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో డ్రైనేజీ సమస్యలపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆకస్మిక పరిశీలన..



ప్రజావాణి వేములవాడ టౌన్ 28 జూన్ 2028 వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ ఏరియా హాస్పిటల్ ముందు ఉన్న డ్రైనేజీ సమస్యలను స్థానిక కౌన్సిలర్లు ఎల్ల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ లతో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆదివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త, మురుగునీటి ప్రవాహం సరిగా లేకపోవడంపై అధికారులతో చర్చించి, వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్య సమస్యలను అడిగి తెలుసుకున్న చైర్మన్, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, నాయకులు నాగుల విష్ణు ప్రసాద్, సిరిగిరి శ్రీకాంత్, తిరుపతి, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చుక్క..ప్రతి చిన్నారికి రక్షణ...

- పోలియో రహిత తెలంగాణే లక్ష్యం.
- 5 సంవత్సరాల లోపు పిల్లలకి పోలియో చుక్కలు వేయించండి.
- పల్స్ పోలియోని విజయవంతం చేద్దాం.
- పిసిసి రాష్ట్ర కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్.






యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 28 యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ లైబ్రరీ దగ్గర నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేయడం జరిగింది. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని పేర్కొంటూ , ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగడపల్లి శ్రీవాణి , పదవ వార్డు కౌన్సిలర్ బింగి నరేష్ , బాలేశ్వర్ , వార్డు ప్రెసిడెంట్ అమర్నాథ్ , శేఖర్ , మధుసూదన్ రెడ్డి , వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ము తున్న బుక్ స్టాల్స్ పై చర్య తీసుకోవాలి

- ధరలు, ప్రచురణకర్తల వివరాలు లేని స్కూల్ పుస్తకాలను అమ్ముతున్న బుక్ స్టాల్స్ పై చర్యలు తీసుకోవాలి
- డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్ విద్య శాఖ అధికారులను డిమాండ్ చేశారు



గరిడేపల్లి ప్రజావాణి జూన్ 28విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తూ ధరలు, ప్రచురణకర్తల వివరాలు ముద్రించని స్కూల్ పుస్తకాలను అమ్ముతున్న బుక్ స్టాల్స్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ అబ్బిరెడ్డి గూడెం లో మాట్లాడుతూ, జిల్లాలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం నిర్దిష్ట బుక్ స్టాల్స్‌తో కుమ్మక్కై విద్యార్థులను అక్కడే పుస్తకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని ఆరోపించారు. మార్కెట్‌లో అమ్ముతున్న అనేక స్కూల్ పుస్తకాలపై గరిష్ట చిల్లర ధర ఎమ్మార్పీ ప్రచురణకర్త పేరు, చిరునామా, ముద్రణ వివరాలు లేకపోవడం గమనార్హమన్నారు. ధరలు మరియు ప్రచురణకర్తల వివరాలు లేకుండా పుస్తకాలను అమ్ముతున్న వినియోగదారుల హక్కులకు విరుద్ధమని, సంబంధిత చట్టాల ప్రకారం ఇది శిక్షార్హమైన నేరమని పేర్కొన్నారు. పుస్తకాల అసలు ధర ఎంతో తెలియని పరిస్థితిలో తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చే ఈ ధోరణిని ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు.అలాగే జిల్లాలోని అన్ని బుక్ స్టాల్స్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ధరలు మరియు ప్రచురణకర్తల వివరాలు లేని పుస్తకాల విక్రయాలను నిలిపివేయాలని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకోబ్, డి వై ఎఫ్ ఐ గ్రామ నాయకులు ఎర్రమళ్ళ దేవా,మల్లం పవన్,లచ్చిమల్ల సందీప్, ఆనంతు, సంతోష్, విజయ్ చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్--కొండం రాజ్‌పల్లి బస్సు సేవలు ప్రారంభం

- హర్షం వ్యక్తం చేసిన బాగు శ్రీకాంత్ యాదవ్



ప్రజావాణి, నంగునూరు జూన్ 28:నంగునూరు మండలం కొండం రాజ్‌పల్లికి హుస్నాబాద్ నుంచి కొత్తగా బస్సు సేవలు ప్రారంభం కావడంతో మండల యువజన కాంగ్రెస్ నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం గ్రామ ప్రజలతో కలిసి కొత్త బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త బస్సు సేవలతో గ్రామ ప్రజలు, విద్యార్థులు, రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. విద్య, వైద్యం, నిత్యావసరాల కోసం హుస్నాబాద్‌కు వెళ్లే వారికి రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులు, విత్తనాలు, ధాన్యం, కూరగాయలను సులభంగా మార్కెట్‌కు తరలించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి బస్సు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బండి తిరుపతి, ఉపాధ్యక్షుడు కొలుపుల బాలకిషన్, వార్డు సభ్యుడు మ్యాక రజనీకాంత్, ప్రధాన కార్యదర్శి పెంతల తిరుపతి, మహేష్ యాదవ్, ఏళ్ల తిరుపతి, గ్రామ మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది

- పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్





మేడిపల్లి జూన్ 28( మన ప్రజావాణి)మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల డివిజన్ బొల్లిగూడెం కమ్యూనిటీ హాల్లో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని,పోలియో చుక్కలు మన పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది అని కొత్త కిషోర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడటం లోకేష్,సూరజ్ నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్,వైద్యాధి కారులు,నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజమే మన లక్ష్యం..

- ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి..
- కమిషనర్ ఇ.శ్రీనివాసులు
- సీఐ వై రామకృష్ణ లు





పలాస ప్రజావాణి ప్రతినిధి పోలియో రహిత సమాజమే మన లక్ష్యం మని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కమీషనర్ శ్రీనివాస్ రావు , కాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ లు అన్నారు.ఈ మేరకు మున్సిపాలిటీ ఆఫీసులో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ "పోలియో రహిత సమాజమే మన లక్ష్యమని ,ఒక్క చిన్నారి కూడా పోలియో బారిన పడకుండా ఉండాలంటే తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలనీ పిలుపు నిచ్చారు.. 'రెండు చుక్కలు - జీవితానికి రక్ష' అనే నినాదంతో ప్రతి ఇంటికీ ఈ సందేశాన్ని తీసుకెళ్లాలి. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేత సప్ప నవీన్ వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు..

## పోలియో చుక్కలు పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది

- మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ సర్పంచ్



గరిడేపల్లి ప్రజావాణి జూన్ 28 గరిడేపల్లి మండలం గరిడేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ ప్రారంభించి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వరకు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని పోలియో రహిత సమాజ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఇది అందరి బాధ్యత అని ప్రభుత్వ ఆరోగ్యశాఖ చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మన గ్రామంలో మూడు కేంద్రాలు ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియో చుక్కలు అందుబాటులో ఉన్నాయని ఏ ఒక్క చిన్నారి మిస్ కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సంజీవ జిల్లా డాక్టర్ నాజియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్ ఎం ఎల్ హెచ్ పి అశోక్ ఏఎన్‌ఎం లు కవిత అంజలి అంగన్వాడీ టీచర్స్ శ్రీలక్ష్మి మంగమ్మ సరిత మేరమ్మ ధనలక్ష్మి వార్డు మెంబర్లు మామిడి అంకమ్మ ఆశా కార్యకర్తలు ఉమా సైదమ్మ ఉపేంద్ర అంజమ్మ గ్రామ ప్రజలు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పోలియో రహిత సమాజం నిర్మిద్దాం...

- ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి
- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్
- బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కమీషనర్ ఎ శైలజ,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ





**మేడిపల్లి జూన్ 28( మన ప్రజావాణి)** పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని డిప్యూటీ కమీషనర్ ఎ శైలజ పిలుపునిచ్చారు.ఆదివారం బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ఎ శైలజ,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోలియో వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని,దేశం పోలియో రహితంగా కొనసాగాలంటే ప్రతి తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.పోలియో నిర్మూలనలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైనదని,ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రజలు ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. ఆరోగ్యవంతమైన భావితరాల కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూపిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ కోట్ల వెంకట్ నరేష్,ఎ ఎన్ ఎం సుజాత, నాయకులు పోగుల దిలీప్ రెడ్డి,ఆరోగ్య శాఖ సిబ్బంది,ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది,

# దేశ సంపదను కార్పొరేట్ల పరం చేస్తున్న పాలకవర్గాలు..

- విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలకు మద్దతు ఇస్తున్నాము..
- భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం కావాలి
- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ





**పలాస ప్రజావాణి ప్రతినిధి** భారతదేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు ధారధత్వం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా పలాస మండలం కోసంగి పురం జంక్షన్ లోగల శ్రమ జీవుల సామాజిక భవనంలో జరిగిన కార్యకర్తలు సమావేశం ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో సిపిఐ యంయల్ లిబరేషన్ పార్టీ సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వర రావు మాట్లాడుతూ ముందుగా సెంట్రల్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు కామ్రేడ్ నంద్ కిషోర్, మరియు భగత్ తివారి, విప్లవ కుమార్ లకు నివాళులు అర్పించారు. దేశంలో విభిన్న మైన వాతావరణం సాగుతున్న నేపధ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేసుకుంటు న్నాం.. ఈ దేశంలో గల సంపదలన్ని కార్పోరేట్లకు అప్పజప్పే ప్రయత్నం లో దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు మునిగిపోయాయి.. దాన్ని ప్రశ్నిస్తే కాల్చి చంపుతున్నారు.గత వారం రోజులు గా జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న వర్షాన్ని, ఎండని లెక్క చేయకుండా విద్యార్థిని, విద్యార్థులు పోరాటం చేస్తున్నారు. ఆ పోరాటానికి నకు మద్దతుగా నిలబడుతుందని తెలిపారు. ఈ దేశంలో గల కార్మిక, కర్షక సమస్యలకు అండగా ఉండి, వారిని చైతన్య పరిచి నిర్మాణ లో ఇముడ్చుకోని పార్టీ చేపడుతున్న భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం కావాలని జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసి రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దిల రామారావు పిలుపు నిచ్చారు.. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కె. దుష్యంత్, పి. అప్పారావు, పి. నాగేశ్వరావు, వి. అప్పయ్య, కె. ఈశ్వరమ్మ, ఎఐసిసిటియు నాయకులు కె. లోకనాదం, నీలిమా,, వల్లభరావు, అర్వైయ్యే, ఐసా, జిల్లా నాయకులు యమ్. కైలాస్, యమ్ నారాయణ,,జగదీష్, రాజారావు,ఎఐకేయం నాయకులు అప్పయ్య, పాపయ్య, ఐప్వా నాయకులు టి. వరలక్ష్మి మరియు ధనరాజు, శ్రీను తదితరులు పాల్గొని విజయ వంతం చేసారు.

# బోయకొండ గంగమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు

- భక్తులతో కిటకిటలాడిన శక్తి క్షేత్రం





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 28** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం దిగువపల్లి గ్రామంలో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ దేవస్థానానికి ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.ఆలయ ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం, తీర్థప్రసాదాల పంపిణీ, తాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు.ఆదివారం ఉదయం 7 గంటలకు హైకోర్టు న్యాయమూర్తులు మహేశ్వరరావు, టి.సి.డి. శేఖర్, చిత్తూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఎన్. జయసూర్య, జిల్లా జడ్జి అరుణ సారిక దేవస్థానానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.దేవస్థాన కార్యనిర్వహణా ధికారి ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక దర్శనం కల్పించి, ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఆదివారం సెలవు రోజు కావడంతో జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# చిన్నారుల నిండు ప్రాణలకు రెండు పోలియో చుక్కలు

- పోలియో రహిత భారత దేశం
- ప్రజలందరి బాధ్యత
- తల్లితండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి
- సర్పంచ్ మల్లారపు జోత్స్న అరుణ్ కుమార్







**వీర్నపల్లి జూన్ 28 ప్రజావాణి:** ఐదెండ్లలోపు చిన్నారుల ఆరోగ్యకరమైన నిండు ప్రాణాల కోరకు తల్లితండ్రులు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని గ్రామ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్ కుమార్ అన్నారు ఆదివారం రోజు పల్స్ పోలియో దినోత్సవం సందర్బంగా సర్పంచ్ మల్లారపు జోత్స్న అరుణ్ కుమార్ పల్స్ పోలియో కార్యక్రమన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు ప్రతి తల్లితండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు పోలియో రహిత భారత దేశం కోసం ప్రజలందరు పాటుపడాలని. చిన్నారుల ఆరోగ్యకర జీవితం కోరకు తల్లితండ్రులతోపాటు గ్రామ ప్రజలందరు పాటుపడాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఉపసర్పంచ్ జక్కుల నరేష్, వార్డు సభ్యులు జోగుల నవీన్, గంగాధరి సంజీవ్ ఏ ఎన్ ఎం లు, ఆశవర్కర్లు ఉన్నారు మండలంలోని అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది

## హుజూర్నగర్ నియోజకవర్గంలోని ప్రతి పేదింటి ఆడబిడ్డ కళ్యాణానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తా

- పిల్లుట్ల రఘు హుజూర్నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 28**గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో నూతన వధూవరులు మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు అమరగాని లక్ష్మణ్ గౌడ్, గౌతమి ల వివాహానికి పిల్లుట్ల రఘు చేయూత ద్వారా పట్టుపంచె,కండువా,పట్టుచీర మెట్టెలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం గ్రామ సర్పంచ్ బొల్లెపల్లి రామనాథన్ గౌడ్ నియోజకవర్గ నాయకులు పోలంపల్లి ఆనంద్ బాబు, మండవ నాగేశ్వరావు గౌడ్, అమరగాని బక్కయ్య నర్సింగ్ రవి, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉప్పుసాక గ్రామంలో ఇంటి స్లాబ్ నిర్మాణ పనులకు శ్రీకారం,...

- సర్పంచ్ వరస.మంగమ్మ... • ఉప సర్పంచ్ పోదేం.సుధాకర్,..



**బూర్గంపహాడ్ మండలం/మనప్రజావాణి/జూన్28,,..** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం,ఉప్పుసాక గ్రామంలో బొర్ర.ఈశ్వరి,శివ ల నూతన గృహ నిర్మాణ పనులలో భాగంగా,ఇంటి స్లాబ్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ వరస మంగమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వరస. మంగమ్మ మాట్లాడుతూ కుటుంబంలో సొంత ఇంటి కాలని సహకారం చేయడం సంతోష్కారమైన విషయమని నిర్మాణ పనులను పూర్తి చేసి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి స్లాబ్ నిర్మాణ మొదలు పెట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాయం.వెంకటేశ్వర్లు, బూర్గంపహాడ్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస. లక్మయ్య ,వార్డు సభ్యులు కొరస.వెంకటేశ్వర్లు, బొల్లి. రామకృష్ణ, అజ్మీర.బాబురావు,సోడే.జయంతి,మడకం.అరుణ ధరావత్. జానకి.రాంబాబు, నాయకులు కోరస. వెంకటేశ్వర్లు,యడమా. రామారావు తదితరులు పాల్గొన్నారు

## కల్మలచెరువు గ్రామం లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ బచ్చలకూరి శ్రీను



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 28** గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ బచ్చలకూరి శ్రీను ప్రారంభించి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని గ్రామ ప్రజలను కోరారు పోలియో రహిత సమాజంగా ఉండాలని అవగాహన లేనివారికి డోర్ టు డోర్ ప్రతి ఇంటికి వెళ్లి ఏఎన్ఎంలు ఆశాలు ఈ యొక్క కార్యక్రమాన్ని విజయం చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో హెచ్ ఈ ఓ సురేందర్ ఏఎన్ఎం రాంబాయి అంగన్వాడి టీచర్ సుగుణ ఆశాలు మహాలక్ష్మి పద్మ , రేష్మ మరియు గ్రామ పెద్దలు ఎల్గూరి సత్యనారాయణ రెడ్డి అమరవరపు ప్రవీణ్ లంజపల్లి భాస్కర్ మీసాల సైదులు నరేష్ సుధాకర్ నాగయ్య భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గుడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



**దేవరకొండ ప్రజావాణి జూన్ 28**గుడిపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ప్రతి చిన్నారి ఆరోగ్యం మనందరి బాధ్యత” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. ప్రియాంక, బీఎల్ఓ అలివేలు, ఆశా వర్కర్లు, మాజీ వైస్ ఎంపీపీ ఆర్వెపల్లి సరిత నరసింహా, వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ, కత్తుల రమేష్, హెల్త్ అసిస్టెంట్ గోవింద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి తమ సహకారం అందించారు.

## గూడెం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్



**బెజ్జంకి,జూన్ 28 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గూడెం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమంలో బెజ్జంకి మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 0-5 సంవత్సరాలు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు సహకరించాలని మీ యొక్క చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొండాయిగూడెం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 28** గరిడేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని గ్రామ ప్రజల ను కోరారు పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ గోధుమల మాధవి అంగన్వాడి టీచర్ అనిత మరియు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# వెలిదండ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ చెన్నగాని సాంబయ్య



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 28**గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, ఉపసర్పంచ్ యానాల సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని అన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించేలా ప్రజలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు జీవితాంతం రక్షణ.





**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం చిల్లపల్లి సిరిపురం దుబ్బ పల్లి గ్రామంలో ఈరోజు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రారంభించారు అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచముల నిలుస్తాయని చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి బంగారు భవిష్యత్తుగా తోడ్పడుతుం దని కోరారు వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో దుబ్బపల్లి సర్పంచ్ ఎ రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు చిలపల్లి సర్పంచ్ గోపు సంతోష్ కుమార్ సిరిపురం సర్పంచ్ గోదారి లక్ష్మీ మహేందర్లు చిన్నారులకు పోలియో చుక్కలు వేసినారు

## జోగిపేటలో పోచమ్మ గుడిలోకి వర్షపు నీరు.. "మా గుడిని పట్టించుకునే నాథుడే లేడు" అంటూ కాలనీవాసుల ఆవేదన





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 28సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ మండలంలోని జోగిపేట పట్టణం 14వ వార్డు బాబా నగర్ కాలనీలో ఉన్న పోచమ్మ గుడిలోకి వర్షపు నీరు చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడి ప్రాంగణంతో పాటు గర్భగుడిలో కూడా నీరు నిల్వ ఉండటంతో భక్తులు పూజలు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.కాలనీవాసుల మాటల్లో, అధికారంలోకి వచ్చిన ప్రతి పార్టీ నాయకులు గుడిని సందర్శించి, గుడి అభివృద్ధి పనులు చేపడతామని, కొత్తగా నిర్మిస్తామని హామీలు ఇచ్చినా ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదని ఆరోపించారు.ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతోందని, వెంటనే నీటి పారుదల సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, పోచమ్మ గుడిని అభివృద్ధి చేయాలని కాలనీవాసులు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 28:** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లో 0--5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దొడ్డపల్లి జగదీశ్, ఆశా వర్కర్లు పద్మ, మమత, ఏఎన్ఎం నిర్మలతో పాటు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దామెర ఎస్సై కొంక అశోక్ సేవలు మరువలేనివి -- బీఆర్ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి




**నడి కూడా జూన్ 28( ప్రజావాణి)**దామెర మండల ఎస్సైగా కొంక అశోక్ గత రెండున్నర సంవత్సరాలుగా దామెర మండలంలోని 14 గ్రామాలు, నడికూడ మండలంలోని 4 గ్రామాల ప్రజలకు సేవలందిస్తూ పోలీస్ వ్యవస్థపై నమ్మకం, భరోసా కల్పించారని బీఆర్ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వివిధ గ్రామాల్లో పోకిరీల ఆగడాలకు అడ్డుకట్ట పడిందంటే అందుకు ఎస్సై అశోక్ కృషి, క్రమశిక్షణే ప్రధాన కారణమని అన్నారు. ప్రజల సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరిస్తూ, అందరికీ అందుబాటులో ఉండే పోలీస్ అధికారిగా ఆయన మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.ఇటీవల దామెర పోలీస్ స్టేషన్‌లో తాత్కాలిక డ్రైవర్‌గా పనిచేసిన రాజు మరణించిన విషయం తెలుసుకుని, మండే ఎండను సైతం లెక్కచేయకుండా ఆయన పాడెను తన భుజాలపై మోసి, స్వంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించి తన మానవత్వాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు.ప్రజలకు ఏ సమస్య వచ్చినా దామెర ఎస్సై కొంక అశోక్ ఉన్నారనే ధైర్యాన్ని కల్పించారని, ఆయనను మరో పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయడం బాధాకరమైన విషయమే అయినప్పటికీ, ఆయన అందించిన సేవలను రెండు మండలాల ప్రజలు ఎప్పటికీ మరువరని తెలిపారు.కొంక అశోక్ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి, ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు లింగాల తిరుపతి తెలిపారు.

# బోయకొండలో భక్తులకు పోలియో చుక్కల పంపిణీ





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 28**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, శక్తి క్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. చౌడేపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆలయానికి విచ్చేసిన చిన్నారులకు పోలియో చుక్కలను అందించారు.ఆలయ కార్యనిర్వాహణ అధికారి (ఈవో), ఉప కమిషనర్ ఏకాంబరం కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఆలయానికి విచ్చేసే భక్తులు తమతో వచ్చిన ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ సిబ్బంది కోరారు. భవిష్యత్ తరాలను పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని వైద్య సిబ్బంది విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## పోలియో వస్తే శాశ్వతంగా ఉంటుందని నివారించడం లో పోలియో చుక్కలు దోహదం

● మాజీ మంత్రి వర్యులు మేడ్చెల్ ఎమ్ ఎల్ ఏ చామకూర మల్లారెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా (ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మేడ్చెల్ ఎమ్ ఎల్ ఏ చామకూర మల్లారెడ్డి పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో అనేది చిన్న పిల్లలను ఎక్కువగా ప్రభావితం చేసే ప్రమాదకరమైన వ్యాధి ఇది ఒకసారి వచ్చిందంటే జీవితాంతం వికలాంగత్వానికి దారి తీస్తుందన్నారు దురదృష్టవశాత్తు,దీనికి పూర్తి చికిత్స లేదని కానీ నివారణ మాత్రం ఖచ్చితంగా ఉందని అదే పోలియో చుక్కలు అని ఆయన తెలిపారు ఇది 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి, ప్రతి పల్స్ పోలియో రౌండ్‌లో పోలియో చుక్కలు వేయించడం చాలా అవసరం అని పేర్కొన్నారు ఇప్పటికే వేసినా, మళ్లీ వేయించాలి. ఇది పూర్తిగా సురక్షితం, ఉచితం ఈ సందర్భంగా తల్లిదండ్రులందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఎలాంటి అపోహలు నమ్మకుండా, మీ పిల్లల భవిష్యత్తు కోసం తప్పకుండా పోలియో చుక్కలు వేయించండి అని అన్నారు

## ఓటరు జాబితా సవరణ SIR కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ SIR కార్యక్రమంలో భాగంగా చేగుంట గ్రామంలో దీూా చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్ గారితో కలిసి ఓటర్ వివరాలు సేకరించి దీూా కర్రె రాజు,కర్రె సాయి సలహా సూచనలు తెలియజేసిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్.ఈ సందర్భంగా చేగుంట,గ్రామ వార్డు సభ్యులు షేక్ ఆరిఫ్, మదస్ శశికాంత్ గౌడ్,ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి కమ్యూనిటీ హాల్ వాణిజ్య సముదాయం తో స్థానికులకు ఉపాధి

● ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 28 ( ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి చర్లపల్లి డివిజన్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి, ఈరోజు నిర్వహించిన కమ్యూనిటీ హాల్ వాణిజ్య సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్, వాణిజ్య సముదాయం భవనాలను ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. స్థానిక ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుందనిఅలాగే వాణిజ్య సముదాయం ద్వారా స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రతిభకు గ్లోబల్ గుర్తింపు

● ఆస్కా కోచ్‌గా ఆర్మూరి శితికంఠ



**రాయికల్: జూన్ 28(ప్రజావాణి)** రాయికల్ పట్టణానికి చెందిన ఆర్మూరి శంకర్ కుమారుడు శితికంఠ అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు సాధించారు. ఆస్ట్రేలియాకు చెందిన ప్రతిష్టాత్మక క్రీడా సంస్థ 'ఆస్ట్రేలియన్ స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ అసోసియేషన్' (ఆస్కా) నిర్వహించిన 'లెవెల్-1 స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్' సర్టిఫికేషన్‌ను ఆయన విజయవంతంగా పూర్తి చేశారు.క్రీడాకారుల శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం, మైదానంలో వారి అత్యుత్తమ ప్రదర్శనను మెరుగుపరిచేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ ఇచ్చేందుకు ఈ కోర్సు దోహదపడుతుంది. ఈ అంతర్జాతీయ గుర్తింపుతో క్లబ్ స్థాయి నుండి ప్రాంతీయ స్థాయి క్రీడాకారుల వరకు ఆధునిక శిక్షణా ప్రోగ్రామ్‌లను రూపొందించే అర్హతను శితికంఠ సొంతం చేసుకున్నారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు అంతర్జాతీయ క్రీడా సంస్థ నుండి ఈ సర్టిఫికేషన్ సాధించడం పట్ల స్థానిక ప్రముఖులు, క్రీడాకారులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

● ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్



**ఆర్మూర్ టౌన్ జూన్ 28 (మన సమగ్ర ప్రజావాణి) :**ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కింది బజార్ ప్రాంతాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణమే మన లక్ష్యమని అన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. భవిష్యత్ తరాలకు అంగవైకల్యం లేని ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సొసైటీ అధ్యక్షుడు రాస ఆనంద్, ఈఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు అర్గుల్ సురేష్, రాంచందర్, నూకల శేఖర్, నవీన్, వినోద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## దంపతులను ఆశీర్వదించిన హరీశ్ రావు



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 28:**మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ ఆదివారం నంగునూరులో నూతన దంపతులను ఆశీర్వదించారు. నంగునూరు కు చెందిన దాసరి లక్ష్మి రాజయ్య దంపతుల కుమారుడు, బీఆర్ఎస్వీ నాయకుడు దాసరి రమేశ్ సోదరుడు దాసరి మహేశ్ వివాహం అర్చనతో ఈ నెల 25 వ తేదీన హుస్నాబాద్ లో జరిగింది. ఈ వివాహానికి పనుల ఒత్తిడి వల్ల మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు హాజరు కాలేకపోయారు. దీంతో ఆదివారం నంగునూరులోని దాసరి రాజయ్య ఇంటికి వెళ్లి నూతన దంపతులు మహేశ్, అర్చన ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కన్నెపల్లి గ్రామంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



**ప్రజావాణి, జూన్, 28**కౌటాల: కన్నెపల్లి గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామ్యం కావాలని, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు అందించే చర్యలు చేపట్టారు. గ్రామంలోని అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం





**ఆర్మూర్ టౌన్ జూన్ 28 (మన సమగ్ర ప్రజావాణి) :**ఆర్మూర్‌లోని కొత్త బస్టాండ్ సమీపంలోని గీతాభవన్ వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గొనే లహరి రఘు గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు జక్కుల రాధాకిషన్, కార్యదర్శి ఖాందేశ్ సత్యం, మాజీ సహాయ గవర్నర్ విజయ్ సారథి, మాజీ అధ్యక్షుడు చరణ్ రెడ్డి, పుష్పాకర్ రావు, వివేకానంద, రాస ఆనంద్, తులసి పట్వారి, వైద్యాధికారి డాక్టర్ శ్రేయ, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఆనంద్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు





**రాయికల్: జూన్ 28(ప్రజావాణి)** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం గ్రామసేవా సమితి ఆధ్వర్యంలో, ముదిరాజ్ సంఘం సహకారంతో పెద్దమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ధ్యావతి సుదర్శన్, విష్ణు బృందం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ మహిళలు బోనం వండుకొని నెత్తిపై పెట్టుకొని, డప్పు చప్పుళ్ల మధ్య పోతరాజుల విన్యాసాలతో పురవీధుల గుండా ఊరేగుతూ పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. తమ పిల్లలను, కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి అధ్యక్షుడు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలియో నిర్మూలనకు ప్రతి చిన్నారికి చుక్కలు తప్పనిసరి

● చౌడేపల్లి మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం



**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 28**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. చౌడేపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, గ్రామ/వార్డు సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక పోలియో బూత్‌లను ఏర్పాటు చేసి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైద్యాధికారులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.చౌడేపల్లి బస్టాండ్ కూడలిలో ప్రత్యేక పోలియో బూత్‌ను ఏర్పాటు చేసి ప్రయాణికుల చిన్నారులకు కూడా పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.మండలంలోని పలు పంచాయతీల్లో నిర్వహించిన పోలియో కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించారు. చిన్నారుల తల్లిదండ్రులను పోలియో బూత్‌లకు తీసుకువచ్చి చుక్కలు వేయించేలా ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సరిహద్దులో "నిఘా" పటిష్టంగా ఉండాలి

● ఆంధ్రా నుంచి వచ్చే అక్రమ ఇసుకపై ఉక్కు పాదం మోపాల్సిందే...

● ఖమ్మం ఏసిపి తిరుపతిరెడ్డి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చే అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఉక్కు పాదం మోపాలని రాష్ట్ర సరిహద్దులో నిఘా పటిష్టంగా ఉండాలని ఖమ్మం ఏసిపి తిరుపతిరెడ్డి ఆదేశించారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వల్లభి చెక్ పోస్ట్ వద్ద ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళికి పలు సూచనలు చేశారు. ప్రధానంగా ముదిగొండ మండలం వల్లభి సమీపంలో మల్కాపురం క్రాస్ రోడ్ అంతర్గత చెక్పోస్ట్ ను పరిశీలించి ఆంధ్ర ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి వద్ద ఓ లారీ అతివేగంగా ప్రయాణించి ఇటీవల ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఆంధ్ర ప్రాంతం నుండి ప్రధానంగా బోనకల్ నాగులవంచ ఖమ్మం పట్టణానికి అర్ధరాత్రి తెల్లవారుజామున వేళలో కూడా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి.ం

# శివాజీ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

● ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహకార్యవాహ్ సాయిమధూకర్ జీ





**రాయికల్; జూన్ 28(ప్రజావాణి)**యువత చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా సహకార్య వాహ్ సాయి మధుకర్ అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన రాయికల్ ఖండ యువ సాంఘిక కార్యక్రమం దేశభక్తి,సంస్కృతి పరిరక్షణ,జాతీయ చైతన్య కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.రాయికల్ ఖండలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో యువకులు గణవేష్‌లో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ప్రధాన వక్త ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా సహకార్యవాహ్ సాయిమధూకర్ జీ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రను స్ఫూర్తిదాయకంగా వివరించారు.శివాజీ మహారాజ్ లేకుంటే హిందూసమాజమే ఉండేది కాదని, శివాజీ వందల కోటలు జయించి జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి రోజు హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప వీరుడని ఆయన స్ఫూర్తితో యువత పని చేయాలని అన్నారు. 1857 తొలి స్వాతంత్ర్య సంగ్రామం నుంచి అనేక మంది మహనీయులు చేసిన త్యాగాలు భారత జాతికి చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. ఝాన్సీరాణి లక్ష్మీబాయి మాతృభూమి కోసం చివరి శ్వాస వరకు పోరాడిన వీరవనిత అని అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ "ఆజాద్‌గానే జీవిస్తాను... ఆజాద్‌గానే మరణిస్తాను" అనే అచంచల దేశభక్తి సంకల్పం,వీర్ సావర్కర్ అండమాన్ సెల్యులార్ జైలులో అనుభవించిన అమానుష కష్టాలు దేశభక్తి ఎంత గొప్పదో నేటి యువతకు గుర్తు చేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే 1857 భారతీయుల మొదటి స్వాతంత్ర్య సంగ్రామ ఉద్యమ సమయంలో గ్రామాల మధ్య రొట్టెలను పంపిణీ చేస్తూ రహస్య సమాచారాన్ని చేరవేసిన సంఘటనలను ప్రస్తావిస్తూ, దేశభక్తి కోసం ప్రజలు ఎంత చాతుర్యంతో,ఎంత సమన్వయంతో పనిచేశారో వివరించారు.డాక్టర్ హెడ్గేవార్ బాల్యం --ప్రతి యువకుడికి ఆదర్శం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ చిన్ననాటి నుంచే దేశభక్తిని జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారని వక్త తెలిపారు. బ్రిటిష్ రాణి పట్టాభిషేక సందర్భంగా పాఠశాలలో పంచిన మిఠాయిలను తిరస్కరించడం, "వందే మాతరం" నినాదాన్ని నిషేధించిన రోజుల్లోనే నిర్భయంగా ఆ నినాదం చేయడం వంటి సంఘటనలు ఆయన అచంచల దేశభక్తికి నిదర్శనమని చెప్పారు. శ్రీరాముడు --యువతకు శాశ్వత స్ఫూర్తి మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడు ధర్మం, కర్తవ్యనిర్వహణ, త్యాగం, నాయకత్వానికి ప్రతిరూపమని, వ్యక్తిగత సుఖాల కంటే సమాజ శ్రేయస్సు,రాజధర్మాన్ని గొప్పగా భావించిన శ్రీరాముని జీవితం ప్రతి యువకుడు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.యువతకు పిలుపు భారతదేశం ఒకప్పుడు ప్రపంచానికి విశ్వగురువుగా,అపార సంపద కలిగిన దేశంగా నిలిచిందని, అయితే అంతర్గత విభేదాలు, ఐక్యత లోపం కారణంగా విదేశీ పాలనను ఎదుర్కోవాల్సి వచ్చిందని వక్తలు పేర్కొన్నారు. అలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ఉండాలంటే యువత చరిత్రను తెలుసుకుని, సంస్కృతిని గౌరవించి,సమాజ సేవలో ముందుండి,దేశ ఐక్యతకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.యువకులు దేశం,సమాజం, సంస్కృతి పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సంకల్పం వ్యక్తం చేశారు. దేశం ముందు--స్వార్థం తరువాత" అనే భావనతో ప్రతి యువకుడు ముందుకు సాగినప్పుడే భారతమాత వైభవం మరింత పెరుగుతుందని, సంఘటిత సమాజమే శక్తివంతమైన దేశానికి పునాది అని,మన చరిత్రను, ధర్మాన్ని గౌరవిద్దాం... మన సనాతన సంస్కృతిని కాపాడుకుందాం. సంఘ సమాజ కార్యంలో సమయమిచ్చి పని చేస్తూ దేశభక్తి నిర్మాణానికి, దేశాభివృద్ధికి మన వంతు సేవ చేద్దామన్నారు. ఈ యువసాంఘిక్ కార్యక్రమంలో ఖండకార్యకారిణి,వివిధ గ్రామాల నుండి 95 మంది స్వయం సేవకులు పాల్గొన్నారు.

# సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా డోంగ్రె సంతోష్



**ప్రజావాణి, జూన్ 28**కుమురం భీం జిల్లా: సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా వాసవి భవన్‌లో జరిగిన జిల్లా సర్పంచుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా డోంగ్రె సంతోష్ ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా జాబరి రవీందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బెండారే కృష్ణాజీ, ఇతర పదవులకు కూడా సభ్యులను ఏకాభిప్రాయంతో ఎంపిక చేశారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, సర్పంచుల హక్కుల పరిరక్షణ, స్థానిక సంస్థల బలోపేతమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సర్పంచుల సంఘం సభ్యుడు బుర్స పోచయ్యతో పాటు జిల్లాలోని వివిధ మండలాల సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందజేశారు.

# పల్స్ పోలియో సిబ్బందికి భోజన వసతి

● కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

● కుషాయిగూడ పీహెచ్‌సీలో వైద్యులకు, ఆశా వర్కర్లకు విందు



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 28 ( ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి, జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక కుషాయిగూడ, జమ్మిగడ్డ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు, నర్సింగ్ సిబ్బందికి, ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేశారు. ?ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి అల్లూరయ్య, పెద్ది శ్రీనివాస్ ల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం రోజంతా విరామం లేకుండా శ్రమిస్తున్న హెల్త్ క్యాంప్ సిబ్బందికి అండగా నిలవాలనే ఉద్దేశంతోనే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భోజన వసతి కల్పనకు సహకరించిన దాతలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో హాస్పిటల్ తరపున డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ పోలియో బూత్‌ల నిర్వహణలో నిరంతరం శ్రమిస్తున్న వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ల కష్టాన్ని గుర్తించి, వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజన వసతి కల్పించడం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొంటూ, దాతలకు కాంగ్రెస్ నాయకత్వానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

?ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు సింగం కిరణ్, మామిడి శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, రహమతుల్లా, సలీం, సువాస్, ప్రకాష్, రాజేష్, సాయి, ఉమేష్, రామ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

● దంతాలపల్లి మండలంలో పల్స్ పోలియో విజయవంతం

● వైద్యాధికారి డాక్టర్ కవిత



**దంతాలపల్లి, జూన్ 28( ప్రజావాణి ):**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి ఆధ్వర్యంలో 0-5 సంవత్సరాల పిల్లలకి పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. సిబ్బంది పల్స్ పోలియో విజయవంతం చేయడం సంతోషకరమని మండల వైద్యాధికారి కవిత అన్నారు. స్థానిక మండల కేంద్రంలో పంతం జాస్మిక నందన్,కాన్సీ నందన్ కు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుత, దంతాలపల్లి మండలం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరు అభినందనీయమని అన్నిచోట్ల పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయంతో చేయడం సంతోష కరమైన విషయమని అన్నారు,నిండు జీవితానికి రెండే పోలియో చుక్కలు ఎంతో ముఖ్యమని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కలిగిన తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుజాత, కళావతి, సుభద్ర, పిల్లల తల్లిదండ్రులు పంతం ఉపేందర్, కుమారి, అంగన్వాడీ టీచర్స్ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మిగడ్డలో ఘనంగా పల్స్ పోలియో



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 28 ( ప్రజావాణి )** గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి, జమ్మి గడ్డలో పోలియో చుక్కలు వేసిన తెలంగాణ టీడీపీ రాష్ట్ర మాజీ సెక్రటరీ నీరు కొండ సతీష్ బాబు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ బిజేఆర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఉప్పల్ ఆడ హక్ కమిటీ మెంబర్ నీరు కొండ సతీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నీరు కొండ సతీష్ బాబు మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తుచేశారు. అవగాహన లోపంతో ఏ ఒక్క చైల్డ్ కూడా చుక్కలు వేసుకోకుండా ఉండిపోకూడదని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు.సెలవు దినమైనప్పటికీ చిన్నారుల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తల సేవలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు తాదురి గగన్ కుమార్, పెద్దాపురం కుమారస్వామి, నరసింహ చారి, దయాకర్, రవి నాయక్, రవి, స్థానిక కాలనీ వాసులు, ఆశా వర్కర్స్ మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ స్మశాన వాటిక టెండర్ ప్రక్రియ వేగవంతం చేయాలని

● ఎమ్మెల్యే గాంధీ ని కోరిన ఆంజనేయులు సాగర్



**శేరిలింగంపల్లి,జూన్28(మన సమగ్ర ప్రజావాణి):** -అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ బస్తీలో ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని,అలాగే ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు బూస్టర్ మోటార్ ఏర్పాటు చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ కలిసి వినతిపత్రం అందజేశారు.బూస్టర్ మోటార్ ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు వినతిపత్రం అందజేసిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా,స్మశాన వాటిక టెండర్ ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని కోరారు.అలాగే,అంజయ్య నగర్ బస్తిలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఒకసారి ప్రత్యేకంగా సందర్శించాలని ఎమ్మెల్యే ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సానుకూలంగా స్పందిస్తూ,సంబంధిత అధికారులతో మాట్లాడి టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయించి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు యాదవ్,కృష్ణ సాగర్,రవి సాగర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మీ శంకర్ నాయక్.



**నసురుల్లాబాద్ జూన్ 28 (ప్రజావాణి)** నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఆదివారం వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లక్ష్మి శంకర్ నాయక్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమానికి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐదు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ శంకర్ నాయక్, ఉప సర్పంచ్ చౌదరి, డాక్టర్ సౌజన్య, ఎల్మిటి కంప్యూటర్ రాయల్ హుస్సేన్. స్టాప్ జయ, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# 80 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 28 ( ప్రజావాణి ) గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నియోజక వర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆదివారం నాడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాప్రా డివిజన్ పరిధిలోని లక్ష్మీ ఎన్క్లేవ్ కాలనీలో రూ. 20 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ చిన్నారుల ఆటస్థలాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సదుపాయాలతో యువత, మహిళలు, చిన్నారులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. అనంతరం చంద్రపురి కాలనీ ఎక్స్టెన్షన్ ప్రాంతంలో రూ. 60 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయిన తర్వాత కాలనీవాసులు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య, రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం తమ లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు ఓటరు వివరాలు నమోదు చేయించుకోవాలి



రాయికల్; జూన్ 28(ప్రజావాణి): సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనలో భాగంగా భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆధ్వర్యంలో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాయికల్ పట్టణంలోని 29వ పోలింగ్ బూత్ పరిధుల్లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన పౌరులు తమ ఓటరు వివరాలను కొత్తగా నమోదు చేసుకోవడం, తప్పులు సవరించుకోవడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, వివరాలు ధృవీకరించుకోవడం చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవదాస్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు లేని వారు, చిరునామా మారిన వారు,18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు బి ఎల్ వో లను సంప్రదించి వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఓ జలంధర్,బిఎల్ వో కోయల్కార్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# సభా వివాహంతో ఒక్కటైన జంట



ప్రజావాణి, సిద్ధిపేట, జూన్ 28:కుల, మత, ఆచార వ్యవహారాలకు అతీతంగా సమానత్వం, మానవత్వం, శాస్త్రీయ దృక్పథాన్ని చాటి చెప్పే స్వాభిమాన వివాహానికి సిద్ధిపేటలోని ఆర్ఎస్ మెట్రో గార్డెన్ వేదికైంది. సుడా కార్యాలయం సమీపంలోని ఆర్ఎస్ మెట్రో గార్డెన్ లో ఆదివారం ఘనంగా జరిగింది. సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగకు చెందిన దబ్బెర విమల,యాదగిరి దంపతుల కూతురు శ్రావణి, చేర్యాల మండలం కమలాయపల్లికి చెందిన గంధమాల లక్ష్మి, రాములు దంపతుల కుమారుడు వివేక్ పెద్దల సమక్షంలో సభా వివాహం చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, హేతువాద ఉద్యమకారులు, సామాజికవేత్తల సమక్షంలో పరస్పరం అంగీకారంతో దాంపత్య జీవితాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వధూవరులు “సాంప్రదాయాల కంటే మనిషి తనాన్ని, భేదాల కంటే ప్రేమను విశ్వసిస్తూ మా కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నాము” అనే సందేశాన్ని అందించారు. ఈ సందేశం కార్యక్రమానికి హాజరైన వారిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రముఖ హేతువాద కవి, రచయిత పెనుమత్స సుబ్బరాజు, భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షుడు జీడి సారయ్య మాట్లాడుతూ సమానత్వం, శాస్త్రీయ ఆలోచన, మానవ విలువలను పెంపొందించే స్వాభిమాన వివాహాలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ వివాహానికి కందికట్ల సునీత, నరసింహ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ వేడుకకు కందికట్ల యాదవ్వ, ఆగయ్య, వజ్రమ్మ, పోచయ్య, లక్ష్మి, యాదగిరి, పద్మ, కనకయ్య, పద్మ, ఆశయ్య, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాల అభివృద్దే ధ్యేయం ...





సంగారెడ్డి కొండాపూర్ మన సమగ్ర ప్రజావాణి జూన్ :28 కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో ఓపెన్ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో (MGNRGS) కింద రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ డ్రైన్ నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి గ్రామ సర్పంచ్ సతీష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంపై గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు మాట్లాడుతూ... ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని, అధికార--ప్రతిపక్ష భేదం లేకుండా నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న నిరెడి బిక్షపతి నివాసం వెళ్లి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పరామర్శించారు .. .చెల్లగోపులారంలో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు...కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్, మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, ఉప సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ మోహన్ గౌడ్, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, డాకూరి శేఖర్, మన్సూర్, సర్పంచ్ రామ్ చందర్, మోహన్, కృష్ణ, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ అనంత రాములు గౌడ్, వార్డు మెంబర్ శివయ్య, రాజు, మాజీ ఎంపీటీసీ రామదాసు, శ్రీను, విష్ణు, శివరాములు, శ్రీకాంత్ రెడ్డి, మహేనుబ్, మహుమద్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పి.వి. నరసింహారావు 105వ జయంతి



మన సమగ్ర ప్రజావాణి జూన్ 28 సంగారెడ్డి జిల్లా ప్రతినిధిఆదివారం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లోని పి.వి. ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ స్మారక కార్యక్రమంలో పి.వి. కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి పి.వి. గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ చాంబర్స్ కమిటీ చైర్మన్, పి.వి. నరసింహా రావు కుమారుడు శ్రీ పి.వి. ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై తన తండ్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘన నివాళు లర్పించారు. అనంతరం డా. జితేందర్ రావు తనుగుల (తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు), ఎం. హరి బాబు తదితరులతో కలిసి మహానేతకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.వి. ప్రభాకర్ రావు మాట్లాడుతూ, పి.వి. నరసింహారావు మరణించి ఎన్నో సంవత్సరాలు గడిచినా ప్రజల హృదయాల్లో ఆయనకు లభిస్తున్న ఆదరణ, గౌరవం ఏమాత్రం తగ్గలేదని అన్నారు. దేశ ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి భారతదేశ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేసిన మహానేతగా పి.వి. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. నిజాయితీ, నిస్వార్థ ప్రజాసేవ, దూరదృష్టి, సమర్థ నాయకత్వం వంటి ఆయన విలువలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని, యువత వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పలువురు వక్తలు పి.వి. నరసింహారావు దేశ ఆర్థిక, విద్యా, విదేశాంగ, పరిపాలనా రంగాల్లో చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని, దేశాభివృద్ధి పథంలో ఆయన చూపిన మార్గం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పి.వి. కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు,సామాజిక కార్యకర్తలు,అభిమానులు మహానేతకు మరోసారి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సంకల్పించారు

# శ్రమ దోపిడీ కి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- లేబర్ కోడ్ లు రద్దు చేయాలి
- ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, బంటు వెంకటేశ్వర్లు




ప్రజావాణి మిర్యాలగూడ జూన్ 28కేంద్ర పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం వల్ల మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మిర్యాలగూడ ఎన్ ఎస్ పి క్యాంప్ లో జరిగిన ఏఐటియుసి మిర్యాలగూడ నియోజక వర్గ 11వ మహాసభ లో పాల్గొని మాట్లాడుతూ పాలక వర్గాలు కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారాయని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోడీ సర్కార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు -అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక -వర్గం సిద్ధం కావాలన్నారు. 44 కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకు రావడం కార్మికులకు శాపంగా మారాయని అన్నారు. పాలకులు కార్మికులను కాదని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయని శ్రమకు తగిన వేతనం ఇప్పించడంలో విఫలమవుతున్నాయన్నారు. గతంలో కార్మిక చట్టాలు అత్యంత పదునుగా ఉండడంతో శ్రమకు తగిన రీతిలో కాకపోయినా కనీసం సగమైనా వేతనం లభించేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తున్నా ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, ధరలు పెరగడం వల్ల కార్మికులు మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ రామస్వామి,మాట్లాడుతూ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటా లకు సిద్ధం కావాలని అన్నారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచడం వలన పేద మధ్య తరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందుకు ఎదుర్కొంటున్నారని అన్నారు. జులై 19వ తేదీన నల్లగొండ జిల్లా ఏఐటీయూసీ మహాసభ విజయవంతం చేయాలని కోరారు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తన్నీరు పాండు రంగారావు ,ఏఐటీయూసీ డివిజన్ నాయకులు జిల్లా యదగిరి , బి బాలకృష్ణ గోగుల యాదగిరి, కే బిక్షం, గోపనాయక్ ,ఎం రాము,షమీమ్,పుల్లారావు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా ప్రజా ప్రభుత్వం

- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్ల ను పరిశీలించిన మంత్రి





ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న ‘రైతు ఆశీర్వాద సభ’ ఏర్పాట్లను ఆదివారం ఆయన వ్యవసాయ శాఖ కార్యదర్శి కె సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించిన మంత్రి, భారీ వర్షాలు కురిసినా కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా జర్మన్ హ్యాంగర్లు, తగిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టిందని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా రైతు ఆశీర్వాద సభ అనుకున్నదానికంటే మరింత ఘన విజయాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో రైతులు సభకు హాజరవుతారని, ఈ సభ రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తీసుకున్న సాహసోపేత నిర్ణయాల వల్ల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రైతుల పట్ల తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల సమన్వయంతో, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం అందరూ కలిసి ఈ రైతు ఆశీర్వాద సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విజయవంతమైన కార్యక్రమంగా నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కేవలం రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలో మరిన్ని వేలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు. కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి విలేకరుల ఆధ్వర్యంలో అలరించిన ధూంధాం కార్యక్రమం

- మత సామరస్యానికి ప్రతీక మొహరం పండుగ
- తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం
- డాక్టర్ నేరెళ్ల దామోదర్ యూఎస్ఏ






**జమ్మికుంట జూన్ 28 (ప్రజావాణి)** మతసామరస్యానికి ప్రతీక మొహరం (పీరీల) పండుగ అని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందామని ఎన్నారై డాక్టర్ నేరెళ్ల దామోదర్ యూఎస్ఏ అన్నారు. మొహరం పండుగను పురస్కరించుకొని మడిపల్లి గ్రామ విలేకరుల ఆధ్వర్యంలో కళాకారులచే నిర్వహించిన ఆటపాట ధూంధాం కార్యక్రమాన్ని మడిపల్లి గ్రామ బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నారై డాక్టర్ నేరెళ్ల దామోదర్ యూఎస్ఏ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశశీ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని కులమత ప్రాంత భేదాలకు అతీతంగా ప్రజలంతా సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. పుట్టిన ఊరుని ఇక్కడ సంస్కృతిని ఎప్పటికీ మరువలేమని మడి పెల్లిలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం పండుగను ఇంత ఘనంగా నిర్వహించడం సంతోషకరమని గ్రామ విలేకరులు బాధ్యతాయుతమైన జర్నలిజం తో పాటు ఇలాంటి సంస్కృతిక కార్యక్రమాలను ముందుండి నడిపించడం అభినందనీయమని అన్నారు. తాను ఈ గ్రామంలో పుట్టిన బిడ్డగా తన తల్లిదండ్రులను స్మరిస్తూ గ్రామాభివృద్ధికి కలలను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు అయ్యే ఖర్చులు తనవంతుగా సగం ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చారు అలాగే గ్రామంలోని స్మశాన వాటిక అభివృద్ధి నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు నిరుపేద ప్రజల వైద్యానికి తన వంతు సహాయ సహకారం అందిస్తానని తెలిపారుఅనంతరం ఎన్నారై డాక్టర్ నేరెళ్ల దామోదర్ ను ప్రజాప్రతినిధులు విలేకరుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్ ఉపసర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ ఏఎంసీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం విలేకరులు ఒగ్గు రమేష్, ఎండి నసీరుద్దీన్ ఆశీబాల ప్రభాకర్ (ప్రభు) బోనగాని యాదగిరి నేరెళ్ల రఘుపతి గంగారపు రఘుబాబుఎండి అంకుష్ అంబాల శ్రీరామ్ కళాకారులు వడ్లకొండ అనిల్ శనిగరపు బాబ్జి తుమ్మనపల్లి రాజు రామంచ భరత్ యాకూబ్ దొగ్గల శ్రీధర్ మిట్టపల్లి బాలు సంధ్య రజిత మంద జగన్ మారముల ప్రభు గంగారపు రాజయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డపాడులో పల్స్ పోలియో కార్యక్రమంలో కిక్కర దిల్లీరావు




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం బొడ్డపాడులో జరిగింది. పలాస నియోజకవర్గ శాసన గౌతు శిరీష మార్గదర్శకాలు పాటించి ఐదు సశీవత్సరాల లోపల ఉన్న పిల్లలకు బొడ్డపాడు సచివాలయం వద్ద హెల్త్ కు సంబందించిన సిబ్బందితో కలిసి పిల్లలకు పోలియో చుక్కలు వేసిన దేశము నేత కిక్కర దిల్లీరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయం సిబ్బంది ఎస్ పావని, బి.శ్రీలక్ష్మి, అంగన్వాడీ టీచర్ సిహెచ్ దానమ్మ, ఆశ కార్యకర్తలు ఎరుమాకు హేమలత, సంక అన్నపూర్ణ లు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి -- ఎమ్మెల్యే చింత ప్రభాకర్




**సంగారెడ్డి ప్రతినిధి మన సమగ్ర ప్రజావాణి జూన్ :28**సదాశివపేట పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి లో గొల్లగూడెం గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు పల్స్ పోలియో తప్పని సరి అన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడటం సమాజం మొత్తానికి బాధ్యత అని అన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి అర్హులైన చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీల మలన్న, నజీర్, అక్బర్ హుస్సేన్, లతీఫ్, మల్లేశం , గొల్లగూడెం సర్పంచ్ సర్పంచ్.శ్రీ. మునిగే సుజాత నవీన్ కుమార్ ఉపసర్పంచ్. కొల్కూరి అశోక్ కుమార్. వార్డ్ మెంబెర్స్. వీ. శోభ గోపాల్. సంగీత కళ్యాణ్. అనిత అశోక్. సర్వేశం. BRS పార్టీ గ్రామ అధ్యక్షులు మరియు నర్సిములు. మల్లేష్ నరేష్ అశోక్ సురేష్ భాను శంకరయ్య , వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రరూపురేఖలు మారుతున్నాయి- విస్తరణ పనులు ముమ్మరం...!

- భక్తులకు మెరుగైన దర్శనం.. వసతులు కల్పించేలా ముందుకు.
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.
- రాజన్న ఆలయం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.





**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -28 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ లో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,దేవాదాయ శాఖ ,పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. పనుల పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు..బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనుల వద్ద ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని వివరించారు. ఇప్పటి వరకు 35 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. శృంగేరి పీఠాధిపతి సూచనలు, ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. ఆలయ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.. ఆలయ విస్తరణ అభివృద్ధిలో భాగంగా ఒక్కో పనికి ఒక్కో గడువు పెట్టుకొని ముందుకు పోతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, మంత్రుల సహకారంతో,శృంగేరి పీఠం వారి సూచనలకు అనుగుణంగా ముందుకు పోతున్నామన్నారు...ప్రస్తుతం అనిమిటి మండపంలో భాగంగా అద్దాల మండపం,బ్రహ్మణ సత్రం, నిత్య అన్నదాన సత్రం,ఇతర పనులు వేగంగా జరుగుతున్నాయని, మరో 1000 సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నమని, త్వరలోనే పనులు పూర్తి చేసి భక్తులకు మెరుగైన దర్శనం కల్పిస్తామన్నారు.. వేములవాడ పట్టణంతో పాటు రాజన్న ఆలయాన్ని సమపాళ్లలో అభివృద్ధి చేస్తామని తెలిపారు..47 కోట్లతో రోడ్డు విస్తరణ, ఆరు కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు..రాజన్న హాలిడే అభివృద్ధితో పాటు 20 కోట్లతో బద్ధీ పోచమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.. నాంపల్లి గుట్ట ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అందులో భాగంగా ఇప్పటికే నాంపల్లి 10 లక్షలతో ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. రానున్న రోజుల్లో నాంపల్లి గుట్టను పర్యాటక రంగంలో తీర్చి దిద్దుతామని తెలిపారు..ఆద్యాత్మిక వాతావరణంలో సకల సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ,భక్తుల మనోభావాలు, ఆగమ శాస్త్ర అనుగుణంగా రాజన్న ఆలయ నిర్మాణం చేపడుతున్నామన్నారు..అంతర ఆలయం అలాగే ఉంటుందని,రాజన్న ఆలయం చెరువు కట్టపై ఉండటం వలన ఆలయాన్ని అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి అభివృద్ధి చేస్తున్నామని, శిలలతో నిర్మాణం ఉంటుందని తెలిపారు..సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ.. రాజన్న ఆలయ పనులు పరిశీలించడం జరిగిందన్నారు..వచ్చే ఏడాది ఆలయ విస్తరణ పనులు పూర్తి చేసి భక్తులకు స్వామి వారి దర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తున్నాం అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం, విప్ సూచనలు అబివృద్ధి చేస్తున్నామన్నారు. ఇంకా అభివృద్ధి పనులకు అంచనాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం భక్తులకు భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవలు దర్శనాలు కల్పిస్తున్నామన్నారు..కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# పుంగనూరు నియోజకవర్గంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం




**మన ప్రజావాణి పుంగనూరు, జూన్ 28**పుంగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, బస్టాండ్లు తదితర పోలియో కేంద్రాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు పోలియో వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. అర్హత కలిగిన ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. దేశాన్ని, రాష్ట్రాన్ని శాశ్వతంగా పోలియో రహితంగా కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పుంగనూరు నియోజకవర్గ నాయకులు ఆర్. రవికుమార్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రజలు సహకరించాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# రాయికల్ అభివృద్ధికే నా ప్రాధాన్యత

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**రాయికల్: జూన్ 28(ప్రజావాణి)** రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం,అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణ మార్కెట్ వాడలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ మాదిగ సంఘం కమాన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "రాయికల్ మార్కెట్ అభివృద్ధికి, అంబేద్కర్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని,మాదిగ కుంటను కొందరు చట్టంలోని లొసుగులతో దోమల కుంటగా మార్చారని,దానిని బాగుచేస్తాని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పేదల సొంతింటి కల సాకారమవుతుందని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పూర్తికి కృషి చేస్తా" అని హామీ ఇచ్చారు. రాయికల్ పట్టణ అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేశామని,అమృత్ స్కీమ్‌లో 16 లక్షల లీటర్ల ట్యాంక్ నిర్మాణంతో తాగునీటి కొరత లేకుండా చేశామని,రాయికల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తా" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని అంబేద్కర్ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య,ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు మచ్చ గంగలక్ష్మి, పల్లికొండ గంగాధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్లు మారంపెల్లి రాణి సాయికుమార్, గన్నె రాజరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు లింగంపెల్లి సుభాష్, ఉపాధ్యక్షులు మారంపల్లి లక్ష్మీ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి దోనకంటి రాజేందర్,కోశాధికారి లింగంపెల్లి భూమయ్య,సహ కార్యదర్శులు గంగాధర్, హన్మాండ్లు,న్యాయ వాదులు లింగంపెల్లి సురేష్,అల్లే పురుషోత్తం,మచ్చ శేఖర్, నాయకులు బాపురపు నర్సయ్య, కోల శ్రీనివాస్, మ్యాకల కాంతారావు, మహేందర్ బాబు, ఫాక్స్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బెజ్జంకి మోహన్,అచ్యుత్ రావు, పడిగెల నరసింహ, కొత్తపెల్లి అరవింద్,సురేష్,భీమన్న, శ్రీనివాస్,సర్పంచులు,అంబేద్కర్ సంఘం సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పై స్పందన: డ్రైనేజీ వ్యవస్థను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్...!

- డ్రైనేజీ సమస్యల నిర్లక్ష్యంపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆగ్రహం.




**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -28 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామమైన తిప్పాపూర్ ఏరియా హాస్పిటల్ ముందు ఉన్న డ్రైనేజీ సమస్యలను స్థానిక కౌన్సిలర్లు ఎల్ల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ లతో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆదివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త, మురుగునీటి ప్రవాహం సరిగా లేకపోవడంపై అధికారులతో చర్చించి, వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్య సమస్యలను అడిగి తెలుసుకున్న చైర్మన్, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, నాయకులు నాగుల విష్ణు ప్రసాద్, సిరిగిరి శ్రీకాంత్, తిరుపతి, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వెనుగుమట్ల శివారులో ప్రమాదవశాత్తు ఓర్రెలో పడి వ్యక్తి మృతి



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, గొల్లపల్లి జూన్ 28 (ప్రజావాణి):** మండలంలోని వెనుగుమట్ల గ్రామ శివారులో ప్రమాదవశాత్తు కాలుజారి ఓర్రె (వాగు)లో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు గొల్లపల్లి ఎస్ఐ ఎం కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. యశ్వంతరావుపేట గ్రామానికి చెందిన దూడ నరసయ్య అలియాస్ బుల్లయ్య (55) మంగళవారం (జూన్ 23న) బ్యాండ్ వాయించే పని నిమిత్తం పక్కనే ఉన్న వేణుగుమట్ల గ్రామానికి వెళ్లాడు. పని ముగించుకుని అదే రోజు సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో తన స్వగ్రామమైన యశ్వంతరావుపేటకు కాలినడకన తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో వెనుగుమట్ల గ్రామ శివారుకు చేరుకోగానే అక్కడ ఉన్న ఓర్రె వద్ద ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడిపోయి నీట మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన పై మృతుడి భార్య దూడ ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## మండల స్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

- 21 బూత్‌లలో 95% లక్ష్యం పూర్తి వైద్యాధికారి డా. సుభాష్





**చిలుకూరు జూన్28(ప్రజావాణి):** చిలుకూరు మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మొత్తం 21 పోలియో బూత్ లలో అమలు చేశామని వైద్యాధికారి డా. సుభాష్ తెలిపారు . ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు తమ తమ గ్రామాల్లో పోలియో బూత్‌లను ప్రారంభించారు మండలంలో మొత్తం 2,639 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయగా, ఇది లక్ష్యంలో 95 శాతం పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, రామాపురం బుడగ జంగాల కాలనీ అధిక ప్రమాద (హై రిస్క్) జనాభా ప్రాంతంగా గుర్తించబడినందున, వైద్యాధికారి ఆధ్వర్యంలోని మొబైల్ బృందం ఇంటింటికీ వెళ్లి 21 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎన్. అంజయ్య, సి. పద్మ, ఎం. పద్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాముకుంట హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం...

- 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 28** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పాము కుంట ఉన్నత పాఠశాల 2005-2006 ఎస్.ఎస్.సి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం రోజు కలుసు కున్నారు. రెండు దశాబ్దాల తర్వాత తిరిగి స్నేహితులందరూ ఒకచోట కలుసుకొని తమ పాఠశాల జీవితాన్ని నెమరు వేసుకొని సంతోషంగా గడిపారు. చెల్మిడి ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించి విద్య నేర్పించిన గురువులు వేణుగోపాల్ , కేశవులు , ఆంజనేయులు , గుర్రం పాండు , పెంట రమేష్ , గొట్టం ఉపేందర్ రెడ్డి లను ఆహ్వానించి ఆశీర్వాదం పొంది సత్కరించారు. పాఠశాల లో చదువుకున్న సమయంలో జరిగిన తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్య నేర్పిన గురువులకు మరోసారి కృతజ్ఞతలు చెప్పారు. సామూహికంగా భోజనాలు చేసి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. చదువు నేర్పిన పాఠశాలకు తోటి స్నేహితులను ఎల్లప్పుడూ గుర్తుంచు కుంటామని తెలిపారు.

## పదవ వార్డులో పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ కుమార్



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 28సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఆందోల్ నియోజకవర్గం లోని జోగిపేట మున్సిపాలిటీలో పదో వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ కుమార్ పల్స్ పోలియో చుక్కలు పంపిణీ చేశారు. కౌన్సిలర్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పుట్టిన పాప నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మరియు పోలియో చుక్కలు వేయించడానికి వచ్చిన మహిళలు చిన్న పిల్లలు అలాగే కాలనీవాసులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం: ఎమ్మెల్యే దొంతి





**చెన్నారావుపేట జూన్ 28 ప్రజావాణి** చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు కోనపురం, లింగాపురం గ్రామాల్లో రూ. లక్షలాది నిధులతో చేపట్టిన వాటర్ ప్లాంట్, స్కూల్ బిల్డింగ్, సీసీ రోడ్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. మహిళా సంఘాల భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వెనుకబడిన గ్రామాలను సీసీ రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, మహిళ లను వడ్డీ లేని రుణాలతో కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ కార్యాలయానికి నిధులు మంజూరు

- దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు







**జమ్మికుంట జూన్ 28 (ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఇల్లంతకుంట మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఇల్లంతకుంట మండలం 2016లో ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ సొంత భవనం లేదని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కు సంబంధించిన కళ్యాణమండపం ఎమ్మార్వో ఆఫీస్ గా కొనసాగించడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ తిరుమల తిరుపతి దేవస్థానం గెస్ట్ హౌస్ లో కొనసాగించడం జరుగుతుందని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో అన్నారు. ఊకదంపుడు ముచ్చట్లు చెప్పే కౌశిక్ రెడ్డి మాటలు తప్ప చేతల్లో కనబడదు అన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు చొరవ తీసుకొని నూతన తాసిల్దార్ భవనానికి నిధులు మంజూరు చేసినందుకుగాను దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఇల్లంతకుంట మండల 18 గ్రామాల ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పది ఆర్టీవో ఆఫీస్ లు 107 నూతన తాసిల్దార్ భవనాలు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కిఐటీ శాసనసభ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యంకి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్ గోలి కిరణ్. కాంగ్రెస్ నాయకులు మారపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలో టి ఎస్ చక్రవర్తి...

- రాష్ట్ర ఇ సి సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం జర్నలిస్టు నేత



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీలో ఖమ్మానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నాయకులు టి.ఎస్. చక్రవర్తికి కీలక బాధ్యతలు దక్కాయి. ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా కమిటీల ఆమోదంతో ఆయనను రాష్ట్ర కమిటీ ఇ సి సభ్యుడిగా నియమించారు. శనివారం ఖమ్మంలోని ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి సమక్షంలో నియామక ప్రకటన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం టి ఎస్ చక్రవర్తి ఎన్నో సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర కమిటీలో ఆయనకు చోటు దక్కడం ఖమ్మం జిల్లాకు గౌరవకారణమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఆయన చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం గతం నుంచి అలుపెరగని పోరాటం చేస్తున్న టి.ఎస్. చక్రవర్తి, జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయన ఎంపికపై జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## బోరు బావుల వద్ద వైర్ల దొంగతనాల కలకలం

- రైతుల్లో భయాందోళన..
- దొంగలు దొరకక అసహనం
- పోలీసుల నిఘాపై ప్రశ్నలు -- రాత్రి గస్తీ పెంచాలని గ్రామస్తుల డిమాండ్.








**కొండాపూర్, జూన్ 28 (ప్రజావాణి):** మండలంలోని గుంతపల్లి, గొల్లపల్లి, మన్నాన్‌పల్లి, చెర్లగోపులారం, తెర్పోల్ గ్రామాల శివార్లలో ఉన్న వ్యవసాయ బోరు బావుల వద్ద కరెంటు వైర్ల దొంగతనాలు వరుసగా చోటుచేసుకుంటుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా తరచూ జరుగుతున్న ఈ చోరీల కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లేందుకు కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. వేసవి కాలం నుంచి ఇప్పటివరకు పలుమార్లు బోరు బావుల వద్ద విద్యుత్ వైర్లు చోరీకి గురయ్యాయని, ప్రతి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు దొంగలను గుర్తించి చర్యలు తీసుకోలేదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వరుసగా దొంగతనాలు జరుగుతున్నప్పటికీ నిందితులు పట్టుబడకపోవడం పట్ల గ్రామాల్లో చర్చ జరుగుతోంది. ఆరుకాలం కష్టపడి పంటలు సాగు చేస్తున్న రైతులకు ఈ చోరీల వల్ల వేలాది రూపాయల నష్టం వాటిల్లుతోందని, దొంగిలించిన వైర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసుకోవడం అదనపు భారం అవుతోందని రైతులు చెబుతున్నారు. రాత్రి సమయంలో పొలాల వద్ద అనుమానాస్పద వ్యక్తుల సంచారం పెరిగినట్లు కూడా స్థానికులు పేర్కొంటున్నారు.

వరుస దొంగతనాలు జరుగుతున్నా గ్రామ శివార్లలో పోలీసు గస్తీ, పెట్రోలింగ్ తగిన స్థాయిలో లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలు పోలీసుల నిఘా వైఫల్యానికి నిదర్శనమని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయడంతో పాటు వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భద్రతను మరింత పటిష్టం చేసి రైతుల ఆస్తులను కాపాడాలని వారు కోరుతున్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ బిజెపి సిపిఎం నాయకులు

**ప్రజావాణి వేములపల్లి జూన్ 28:** వేములపల్లి మండల కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున బీఆర్ఎస్, బిజెపి, సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని కాంగ్రెస్ పాలనలో ప్రశ్నించేగొంతుకులను నొక్కుతున్నారని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన రాక్షసి పాలన నడుస్తుందన్న నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తోందని బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ పర్యటనను అడ్డుకుంటారనే ముందస్తు సమాచారంతోనల్గొండ జిల్లా వేములపల్లి పోలీసులు తెల్లవారుజామున ఉదయం 4 గంటల ప్రాంతంలో బీఆర్ఎస్, బిజెపి సిపిఎం సర్పంచ్‌లను హామీలు ఏమ్యాయి అనిప్రశ్నించిన నాయకులను అక్రమ అరెస్ట్ చేశారని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు ఉద్యోగాల భర్తీపై మౌనంఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం ఉద్యోగాల భర్తీ చేపడతామని, నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ విస్మరించిందని, ప్రస్తుత అక్రమ నియామకాలపై ప్రభుత్వం




మౌనం వహించడం దురదృష్టకరమని మండిపడ్డారు. గ్రామ పంచాయతీల నిధుల విషయం లో మోసం సర్పంచ్ ఎన్నికల కంటే ముందు గ్రామాల అభివృద్ధి కోసం మేజర్ గ్రామ పంచాయతీలకు 10 లక్షలు, చిన్న గ్రామ పంచాయతీలకు 5 లక్షలు ఇస్తామని చెప్పి, ఇంతవరకు ఆ హామీని నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, 420 దొంగ హామీలతో మోసం చేయడం తప్ప ఏ ఒక్క హామీని క్షేత్రస్థాయిలో నెరవేర్చలేదు. హామీలు పక్కనబెట్టి గాలిలో తిరుగుతున్న ముఖ్యమంత్రి ఖబర్దార్ అని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విరుద్ధం ఈ నిర్బంధాలు ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, కానీ పోలీసులు అర్ధరాత్రి వేళల్లో నాయకులను, విద్యార్థులను అక్రమంగా నిర్బంధించడం ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్ట అని నాయకులు ఆరోపించారు. ప్రజా సమస్యలు కై ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అక్రమ అరెస్టులో వేములపల్లి సర్పంచ్ సర్పంచ్ పుట్టల సందీప్, చల్లమల్ల సీతారాం రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, సంపత్, చందు, సైదులు, అరెస్టు చేశారు.

# నూతన తహసిల్దార్ కార్యాలయానికి నిధులు మంజూరు

● దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట జూన్ 28 (ప్రజావాణి)**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఇల్లంతకుంట మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఇల్లంతకుంట మండలం 2016లో ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ సొంత భవనం లేదని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కు సంబంధించిన కళ్యాణమండపం ఎమ్మార్వో ఆఫీస్ గా కొనసాగించడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ తిరుమల తిరుపతి దేవస్థానం గెస్ట్ హౌస్ లో కొనసాగించడం జరుగుతుందని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో అన్నారు. ఊకదంపుడు ముచ్చట్లు చెప్పే కౌశిక్ రెడ్డి



మాటలు తప్ప చేతల్లో కనబడదు అన్నారు. హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు చొరవ తీసుకొని నూతన తాసిల్దార్ భవనానికి నిధులు మంజూరు చేసినందుకుగాను దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఇల్లంతకుంట మండల 18 గ్రామాల ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పది ఆర్టీవో ఆఫీస్ లు 107 నూతన తాసిల్దార్ భవనాలు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కిఐటీ శాసనసభ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యంకి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు గొడిశాల పరమేష్ గోలి కిరణ్. కాంగ్రెస్ నాయకులు మారపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు- జీవితాంతం రక్షణ, వికలాంగత్వానికి వీడ్కోలు....!

● ప్రజల బాధలను తుడిచి ఎన్నో సేవలందిస్తున్న డి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ వాసాల శ్రీనివాస్.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -28 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నాంపల్లి ఆవరణ లో ఆదివారం రోజున పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5 వార్డ్ కౌన్సిలర్ వాసాలలావణ్య శ్రీనివాస్. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కల వేసి వాటి ప్రాధాన్యతను తల్లిదండ్రులకు తెలియజేశారు పోలియో నిర్మూలనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమాన్ని గ్రామంలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలన ముఖ్యద్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో ఏఎన్ఎం సృజన మేడం ఆశ వర్కర్లు లావణ్య మరియు శ్యామల అంగన్వాడి టీచర్లు వనిత. సుగుణ మరియు చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొని ఇట్టి పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ఎస్ ఐ ఆర్ పై అవగాహన పెంచుకొని ఓటర్లకు సహకరించాలి:

● మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 28:** కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంపై పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ బూత్ లెవల్ ఏజెంట్లకు (బి ఏల్ ఏ లు) ఆదివారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అవగాహన కల్పించారు. స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సర్ కార్యక్రమంపై పూర్తి అవగాహనతో పనిచేస్తూ ఓటర్లకు సహకరించాలని సూచించారు. సర్ ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనలను వివరించి, ప్రజలకు సరైన సమాచారం అందిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని చెప్పారు. కార్యక్రమం అమలులో పారదర్శకతకు సహకరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ బి ఏల్ ఏ లకు పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ



చేశారు. ప్రతి బి ఏల్ ఏ క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, కౌన్సిలర్



వెన్నం సుజాత రవీందర్, మండల అధ్యక్షులు మార్క్ లక్ష్మణ్, ఐరెడ్డి వెంకటరెడ్డి, రామ్ రెడ్డి, నాయకులు బాయిని రాజమల్లు, దేవయ్య, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, సర్పంచులు కుమారి, మచ్చ యాదగిరి అరుణ, పటాకుల అనుష అనీల్ తదితరులు, బి ఏల్ ఏ లు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**ప్రజావాణి జూన్ 28 పుల్కల్**రాష్ట్ర ప్రభుత్వం పోలియో వ్యాధి నిర్మూలన కోసం అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు రెండు చుక్కల మందుతో జీవితాంతం పోలియో వ్యాధి రాకుండా ఈ చుక్కల మందు ఎంతగానో ఉపయోగపడుతుందని వైద్య నిపుణులు తెలిపారు అందులో భాగంగా ఆదివారం



నాడు పుల్కల్ ఉమ్మడి మండలంలో అన్ని గ్రామాలలో పోలియో చుక్కల మందుకు అపూర్వ స్పందన లభించింది ప్రతి గ్రామంలో చుక్కల మందును వేయించేందుకు భారీ ఎత్తున ప్రజలు సెంటర్లకు వెళ్లి తమ పిల్లలకు పోలియో చుక్కల మందులను వేయించుకున్నారు ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు. ఉపసర్పంచులు వార్డు సభ్యులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు దీంతో పోలియో చుక్కల మందుకు అపూర్వ స్పందన లభించింది దీంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగింది

# పలాస జంటపట్టణాల్లో బడా బాబుల ఆర్థిక మోసాల్లో విద్యాసంస్థలు ఇరుక్కున్నాయి..

● విద్యా వ్యవస్థలో విలువలకు చోటు లేదు. మణి దోపిడి జరుగుతుంది..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ పలాస నియోజక వర్గంలో ప్రైవేట్ స్కూళ్లు కాలేజీలు ల్లో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పాలకులు పేదల, మధ్య తరగతి ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు విద్య అందించేందుకు సర్కారు కొన్ని నిబంధనలు ఉన్నాయి. అయితే సర్కార్ ఇచ్చిన నిబంధనలు అమలు చేయడం లేదు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గతములో విద్య అంటే వ్యక్తిత్వ వికాసం, మానవీయ విలువలు, సమాజ సేవకు మార్గదర్శకంగా భావించేవారు. గురుకులాలు, ఆశ్రమాలు విద్యార్థుల్లో జ్ఞానంతో పాటు నైతిక విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలిచేవి. అయితే కాలక్రమేణా విద్యారంగంలో చోటుచేసుకున్న మార్పులతో విద్య సేవా రంగం నుంచి వ్యాపార రంగంగా మారిందనే అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది. విద్యా వ్యవస్థ ఆర్థిక లాభార్జన గా మారింది నేడు కార్పొరేట్ విద్యాసంస్థలు ఆధునిక సౌకర్యాలు, ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్రత్యేక కోర్సుల పేర్లతో తల్లిదండ్రులను ఆకర్షిస్తూ భారీ ఫీజులు వసూలు చేస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు లక్షల రూపాయల ఫీజులు విధించడం మధ్యతరగతి, పేద కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారంగా మారుతోంది. చదువు అనేది హక్కు కంటే కొనుగోలు చేసే వస్తువుగా మారిందనే ఆవేదన




వ్యక్తమవుతోంది. విద్య పేరుతో కిరాణా షాపులు మాదిరిగా విలువలు కనుమరుగుతున్నాయి. అడ్మిషన్ల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల వరకూ చేరుకోవడం, ఐఐటీ, ఒలింపియాడ్, టెక్నో వంటి పేర్లతో విద్యార్థులను ఆకర్షించడం, మార్కులు, ర్యాంకులకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల విద్యలో విలువలు క్రమంగా కనుమరుగవుతున్నా యనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యార్థులపై అధిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రవేట్ కాలేజీల్లో చదువు చెప్పే వారికి ఉద్యోగ భద్రత లేదని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది కూడా సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు




ఉన్నాయి. విద్యను సమాజాభివృద్ధికి ఉపయోగపడే సాధనంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అది లాభాల కోసం నడిచే వ్యాపారంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు తనిఖీలు నిర్వహించాలనీ ఇక్కడ ప్రజలు కోరుతున్నారు విద్యారంగంలో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం సమగ్ర విధానం రూపొందించడంతో పాటు కార్పొరేట్ విద్యాసంస్థలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించే విధానాలను అమలు చేస్తేనే విద్యార్థుల్లో విలువలు పెంపొందడమే కాకుండా భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# జల్లిలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



**చెన్నారావుపేట జూన్ 28 ప్రజావాణి** మండల పరిధిలోని జల్లి గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక పోలియో బూత్‌లో గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. గతంలో పోలియో మహమ్మారి వల్ల ఎంతోమంది అంగవైకల్యానికి గురయ్యారని, అలాంటి పరిస్థితి రాకూడదనే ప్రభుత్వం ఏటా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామంలోని అర్హులైన చిన్నారులందరికీ 100 శాతం చుక్కలు వేయడమే లక్ష్యమని సర్పంచ్ స్పష్టం చేశారు.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా గెలుపొందిన లెంకలపల్లి శరత్ కుమార్

● తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నిర్వహించిన ఎన్నికల్లో





**జమ్మికుంట జూన్ 28 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా జమ్మికుంట ఆర్యవైశ్య సంఘంలో 1800 మంది ఓటర్లు ఉండగా ఈ ఎన్నికల్లో 792 మంది ఓటర్లు పోలింగ్ లో పాల్గొన్నారు. ఈ ఎన్నికలు ఆర్యవైశ్య కన్వీనర్ల ఆధ్వర్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక జమ్మికుంట పోలీసుల సమక్షంలో జరిగాయి జమ్మికుంట పట్టణ అధ్యక్ష పదవి కోసం నలుగురు ప్రత్యర్థులు నిలువగా ఈ ఎన్నికల్లో మొదటి స్థానంలో లెంకలపల్లి శరత్ కుమార్ కు 461 ,రెండవ స్థానంలో రావికంటి మధు 319 రావి కంటి దామోదర్ 09 అభ్యర్థులకు ఓట్లు పోల్ అయ్యాయి. ఈ ఎన్నికల్లో తన ప్రత్యర్థులపై లెంకలపల్లి శరత్ కుమార్ 142 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం కన్వీనర్లు గెలుపొందిన జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు శరత్ కుమార్ కు అధ్యక్ష పదవి ధ్రువీకరణ పత్రన్నీ అందజేశారు ఈ ఎన్నికల్లో ఎలాంటి ఆలోచనలు జరగకుండా రక్షణ కవచంగా నిలిచిన జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ పోలీస్ సిబ్బందికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రివిలేజ్ ఎస్టేట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాజకీయ ప్రముఖులు, మాజీ కార్పొరేటర్లు
- కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం
- నూతన అధ్యక్షుడు వంగ గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దేవర సాయికృష్ణ

**మేడిపల్లి జూన్ 28 (మన ప్రజావాణి)**బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ప్రివిలేజ్ ఎస్టేట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్,అరవింద కాలనీ అధ్యక్షుడు చిన్న తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడు వంగ గోపాల్ రెడ్డి,ఉపాధ్యక్షుడు సాయిరాం,ప్రధాన కార్యదర్శి దేవర సాయికృష్ణ,జాయింట్ సెక్రటరీ జనగామ రామకృష్ణ రెడ్డి,కోశాధికారి మదన్ మోహన్ రావు,కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార ఉత్సవంలో పాల్గోని కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకొని కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.







అనంతరం అధ్యక్షుడు వంగ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం గెలిపించిన కాలనీ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అభివృద్ధికి నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అలాగే తమ కమిటీ సభ్యులను ఆశీర్వదించడానికి వచ్చిన ముఖ్య అతిథులకు,కార్యక్ర మాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**ప్రజావాణి మిర్యాలగూడ జూన్ 28** మిర్యాలగూడ నియోజకవర్గం లోని పలు దేవాలయాలలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ఆలయాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికి, వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం భక్తులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో ఆప్యాయంగా మమేకమై వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు సందర్భంగా మాట్లాడుతూ, ఆధ్యాత్మికత మన సంస్కృతికి మూలాధారం. దేవాలయాలు సమాజంలో ఐక్యత, సత్సంకల్పం, సేవాభావాన్ని పెంపొందించే పవిత్ర కేంద్రాలు. ప్రతి ఒక్కరూ ధార్మిక విలువలను ఆచరిస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలిఅని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!





తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.

మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతౌలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**చందిప్ప క్షేత్రం చరిత్ర**

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

**ఆలయ జీర్ణోద్ధరణ**

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

**ఆలయ విశేషాలు**

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు

పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

**సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం**

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

**పూజోత్సవాలు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

**ఓం నమః శివాయ**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# జుట్టు సమస్యలకు "మునగాకు"! - ఎలా ఉపయోగించాలో తెలుసా?



జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే కుదుళ్లు దృఢంగా ఉండాలి. ఇందుకోసం పోషకాహారం తీసుకోవడం, సహజసిద్ధమైన హెయిర్? ప్యాక్స్ వేసుకుంటుంటారు చాలామంది. అయితే, ఈ జాబితాలో మునగాకు పొడిని కూడా చేర్చుకోమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో దీన్ని కూరల్లో భాగం చేసుకోమంటున్నారు. అలాగే, ఈ పొడితో హెయిర్ ప్యాక్స్ లేదా మాస్కులు వేసుకోమని సూచిస్తున్నారు. దీనివల్ల కుదుళ్లు ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని చెబుతున్నారు. మరి,

జిడ్డుదనం దూరం : కుదుళ్లు జిడ్డుగా మారడం వల్ల దురద, చుండ్రు వంటి సమస్యలొస్తాయం టున్నారు నిపుణులు. ఇవి జుట్టు రాలడానికి కారణమవుతాయని చెబుతున్నారు. ఈ క్రమంలో మునగాకు పొడి వీటికి విరుగుడుగా పని చేస్తుందని పేర్కొంటున్నారు. ఇందులో ఉండే జింక్ అనేది కుదుళ్లలోని నూనె గ్రంథులు విడుదల చేసే సీబమ్?ను క్రమబద్ధీకరిస్తుందని తెలియజేస్తున్నారు. తద్వారా కుదుళ్లు తేమగా ఉండటంతో పాటు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుందట. కురులు ప్రకాశవంతంగానూ కనిపించేలా చేస్తాయంటున్నారు.

"సరిపోదా శనివారం" - నీలి మేఘమాలవో, నీలాల తారవో!దురద రాకుండా : కొంతమందికి కుదుళ్లలో దురద, పొక్కుల్లా ఏర్పడడం వంటి సమస్యలు వస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి వారు మునగాకు పొడితో తయారు చేసిన హెయిర్ మాస్కులు ఉపయోగించడం.. ఈ పొడిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మునగాకు పొడిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు కుదుళ్లలోని ఆయా సమస్యల్ని దూరం చేయడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయ ంటున్నారు.ఒత్తిడిని తగ్గిస్తాయి : శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ చర్మ ఆరోగ్యంపైనే కాదు.. కుదుళ్లపైనా ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, వీటితో పోరాడే గుణాలున్న మునగాకు పొడిని మనం తీసుకునే ఆహారం, పాటించే బ్యూటీ రొటీన్?లో భాగం చేసుకోమని సూచిస్తున్నారు. ఈ పొడిలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అనేవి ఫ్రీ రాడికల్స్?తో పోరాడి ఒత్తిడిని తగ్గిస్తాయని తెలియజేస్తున్నారు.

ప్రకాశవంతంగా : జుట్టు ఒత్తుగా పెరగడమే కాదు.. ప్రకాశవంతంగా ఉన్నప్పుడే దాని అందం ఇనుమడిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మునగాకులోని బెహెనిక్ ఆమ్లం ఈ పనుల్ని సమర్థంగా నిర్వర్తిస్తుందని పేర్కొంటున్నారు. ఎందుకంటే, ఈ ఆమ్లం జుట్టుకు సహజసిద్ధమైన కండిషనర్?లా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. తద్వారా ఆశించిన ఫలితాన్ని పొందచ్చట.

కుదుళ్లు దృఢంగా : కుదుళ్లు ఆరోగ్యంగా, దృఢంగా ఉన్నప్పుడే జుట్టు ఒత్తుగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# కోటి జన్మల పుణ్యఫలం అందించే దక్షిణ కాశీ- కడపలోని ఈ మహిమాన్విత శివక్షేత్రం గురించి తెలుసా?





: తనను ఆశ్రయించిన భక్తుల పాపాలు పోగొట్టి ముక్తిని ప్రసాదించే పరమేశ్వరుడు వెలసిన ఎన్నో క్షేత్రాలు పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. మన సనాతన ధర్మం సర్వాధార చైతన్యమే శివుడిని అంటోంది. సాలెపురుగు, సర్పం, ఏనుగు వంటి మూగజీవాలకు కూడా మోక్షాన్ని ప్రసాదించి శివుడు భోళాశంకరుడయ్యాడు. ఈ సకల చరాచర సృష్టి మొత్తం పరమేశ్వరుడు వ్యాపించి ఉన్నాడు. అజ్ఞానంతో మనమే శంకరుని ఉనికి కనిపెట్టలేక ఆలయాలు నిర్మించి పూజోత్సవాలు జరుపుకుంటున్నాం. అందుకే తన భక్తుల కోసం శివుడు అనేక ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసాడు.

**దక్షిణ కాశీ ఈ క్షేత్రం**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రం కడప జిల్లా పులివెందుల సమీపంలోని లింగాల మండల పార్నపల్లెలో వెలసి ఉంది. దక్షిణ కాశీగా పేరొందిన ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు కొలువై పూజలందుకుంటున్నాడు. సాధారణంగా శివుని ఆలయాలు తూర్పు ముఖంగా ఉంటాయి. కానీ కోన మల్లేశ్వరం క్షేత్రంలో మాత్రం శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి ఉన్నాడు. ఈ క్షేత్రంలో శివలింగాన్ని కణ్వమహర్షి ప్రతిష్ఠించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**స్థల పురాణం**

పురాణాల ప్రకారం ఈ ప్రదేశంలో కణ్వమహర్షి శివలింగాన్ని ప్రతిష్ఠించి తపస్సు చేసినట్లుగా తెలుస్తోంది. సీతారామలక్ష్మణులు కూడా తమ వనవాస ప్రాంతంలో ఈ క్షేత్రాన్ని దర్శించి పూజలు జరిపినట్లుగా తెలుస్తోంది. కాలక్రమేణా పాండవుల మనవడు, పరీక్షిత్తు మహారాజు కుమారుడైన జనమేజయుడు కోన మల్లేశ్వరం ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణాన్ని అనుసరించి స్పష్టం అవుతోంది.

**మునులు తపస్సు చేసిన పుణ్య ప్రదేశం**

పూర్వం ఒకానొకసారి ఐదుగురు మునీశ్వరులు తూర్పు నుంచి పడమర వైపుకు ప్రవహించే నదీ తీరంలో తపస్సు చేయాలని భావించి కాలినడకన తిరుమల నుంచి బయల్దేరారు. కడప జిల్లా గండి క్షేత్రం వద్ద పాపాఘ్ని నది తూర్పు నుంచి పడమరకు ప్రవహిస్తుండడంతో వారు ఆ నదీ తీరంలో తపస్సు చేసుకుంటూ అక్కడే ఉన్నారు.

'కోన' కు చేరుకున్న మునీశ్వరులు కాలక్రమేణా జనసంచారం పెరగడంతో మునీశ్వరులు అక్కడ నుంచి కాలిబాటన బయలుదేరి 'కోన' ప్రదేశానికి చేరుకున్నారు. ఆ మునీశ్వరులు ఈ ప్రాంతాన్ని కణ్వమహర్షి, సీతారాములు నడయాడిన పవిత్ర ప్రదేశంగా తమ దివ్యదృష్టితో గుర్తించి అక్కడే తమ తపస్సును కొనసాగించారు.

**శివ సాక్షాత్కారం**

ఒకసారి ఆ మునీశ్వరులకు శివుడు స్వప్నంలో దర్శనం ఇస్తాడు. దాంతో ఆ మునులు తత్పురుష, వాయవ్య, అమోఘ, మృత్యుంజయ, అగ్ని జ్యోత్స్న అనే ఐదు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలు నేటికీ అక్కడ దర్శనమిస్తాయి.

**ఆలయ విశేషాలు**

గర్భాలయంలో శివుడు పశ్చిమాభి ముఖంగా వెలసి భక్తుల పాలిట కొంగుబంగారమై పూజలందుకుంటున్నాడు. ఆలయ ప్రాంగణంలో చాముండేశ్వరి దేవి, పార్వతి దేవి, హనుమంతుడు, దత్తాత్రేయ స్వామి వంటి దేవీ దేవతల ఉపాలయాలున్నాయి. ముందుగా పరమశివుని దర్శించుకున్న అనంతరం భక్తులు ఈ దేవీదేవతలను కూడా దర్శించుకుంటారు.

**పూజోత్సవాలు**

దక్షిణ కాశీగా పేరొందిన కోన మల్లేశ్వరం క్షేత్రంలో కార్తిక మాసంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. అలాగే మాఘమాసంలో వచ్చే నాలుగు సోమవారాలు, మహాశివరాత్రి పూజలు వీక్షించడానికి స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

పరమ పవిత్రం కోనేటి స్నానం

కోన మల్లేశ్వరం క్షేత్రంలో ఉన్న పవిత్ర కోనేటిలో ఉన్న నంది నోటి నుంచి నిత్యం జలప్రవాహం ఉంటుంది. ఈ పవిత్ర కోనేటిలో స్నానం చేసి శివుని దర్శించుకుంటే పంచారామాలు, కాశీ క్షేత్రాన్ని దర్శించిన ఫలితం లభిస్తుందని విశ్వాసం.

**కోటి జన్మల పుణ్యఫలం**

కార్తిక మాసం చివరి సోమవారం రోజు మునీశ్వరులు అదృశ్య రూపంలో వచ్చి ఈ కోనేటిలో స్నానం చేసి పరమశివుని పూజిస్తారని విశ్వాసం. అతి ప్రాచీనమైన, మహిమాన్వితమైన ఈ క్షేత్రాన్ని సందర్శించి శివయ్యకు పూజలు జరిపిస్తే విద్యాప్రాప్తి, వివాహం, ఉద్యోగం, రుణ విమోచనం, సంతానప్రాప్తి కలుగుతాయని విశ్వాసం. అసలు ఈ క్షేత్ర దర్శనమే కోటి జన్మల పుణ్యఫలమని భక్తుల విశ్వాసం.

ఈ మహిమాన్వితమైన క్షేత్రాన్ని దర్శించి మనం కూడా శివయ్య అనుగ్రహాన్ని పొందుదాం.

**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ విషయం.

# ఆటో దూకుడు- ఈ ఏడాది చిన్న కార్లదే హవా!



ఏప్రిల్ 2026 ముగియడంతో, కార్ల తయారీ సంస్థలు తమ విక్రయ గణాంకాలను విడుదల చేశాయి. హ్యుందాయ్, టాటా, మహీంద్రా, కియా సానుకూల రీతిలో కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించాయి. గత నెలలో, దాదాపు అన్ని కార్ల బ్రాండ్లు 2026 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలలో గణనీయమైన వార్షిక వృద్ధిని నమోదు చేశాయి. దేశీయ మార్కెట్‌లో టాటా మోటార్స్, మహీంద్రా వరుసగా రెండవ, మూడవ స్థానాలను పటిష్ఠంగా నిలబెట్టుకున్నాయి. అయితే హ్యుందాయ్ ఈ నెలలో ఇప్పటివరకు తన అత్యుత్తమ ప్రదర్శనతో మహీంద్రాతో ఉన్న అంతరాన్ని తగ్గించుకుంది. మరోవైపు కియా ఇండియా ఏప్రిల్ నెలలో రెండవ తరం కియా సెల్టోస్, సోనెట్‌లకు లభించిన భారీ డిమాండ్?తో కంపెనీ చరిత్రలోనే అత్యధిక హోల్‌సేల్ విక్రయ గణాంకాలను నమోదు చేసింది. 1. మారుతి సుజుకి అమ్మకాలు: మొదట మారుతి సుజుకి గురించి మాట్లాడుకుంటే, ఏప్రిల్ 2026లో కంపెనీ దేశీయంగా 187,704 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇది సుజుకి చరిత్రలోనే అత్యధిక నెలవారీ అమ్మకాలు. హ్యాచ్‌బ్యాక్‌లు, సెడాన్‌లు, ాఖఎల వంటి వైవిధ్యభరితమైన వాహనాల శ్రేణితో ఈ కార్ల తయారీ సంస్థ విక్రయాల పరంగా మార్కెట్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. కంపెనీకి కాంపాక్ట్, మిడ్-సైజ్ సెగ్మెంట్ అమ్మకాలు 80,659 యూనిట్లుగా ఉన్నాయి. అదే సమయంలో మారుతి "ఆల్టో ఖ10", "వాగన్‌ఆర్", "హ-ప్రెస్సో" వంటి చిన్న కార్లు 16,066 యూనిట్ల విక్రయాలకు దోహదపడ్డాయి. మరోవైపు, ఈ నెలలో మారుతి ఇ-విటారా కూడా 2,006 యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఇందులో దాదాపు 85 శాతం అమ్మకాలు దాని పెద్ద 61ఎెఔష్ట బ్యాటరీతో కూడిన వేరియంట్ నుంచే వచ్చాయి. 2. టాటా మోటార్స్ అమ్మకాలు: దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ విషయానికి వస్తే, ఏప్రిల్ 2026లో ఈ సంస్థ తన రెండవ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సమయంలో కంపెనీ వాహన అమ్మకాల్లో గతేడాదితో పోలిస్తే (ఎమ్ఖతీ-శీఅ-ఎమ్ఖతీ) 30.5 శాతం వృద్ధి నమోదైంది. ఏప్రిల్ 2025లో 45,199 యూనిట్లుగా ఉన్న అమ్మకాలు ఇప్పుడు దానెక్సాన్, పంచ్ వంటి మోడళ్లకు ఉన్న బలమైన డిమాండ్?తో టాటా మోటార్స్ అమ్మకాలు మరింత ఊపందుకుంటున్నాయి. ఈ మోడలో మొత్తం జుఎ (ఎలక్ట్రిక్ వాహనాల) విక్రయాలు 9,150 యూనిట్లుగా నమోదయ్యాయి. 3. మహీంద్రా ు మహీంద్రా అమ్మకాలు: ఏప్రిల్ 2025లో విక్రయించిన 52,330 యూనిట్లతో పోలిస్తే, ఏప్రిల్ 2026లో మహీంద్రా ు మహీంద్రా 56,331 యూనిట్ల దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే 8 శాతం పెరుగుదలను సూచిస్తుంది. అయితే మార్చి 2026లో విక్రయించిన 60,272 యూనిట్లతో పోలిస్తే, కంపెనీ అమ్మకాలు 6.5 శాతం తగ్గాయి.కంపెనీ గత నెలలోనూ తన మూడో స్థానాన్ని నిలబెట్టుకుంది. టాటా మోటార్స్‌తో దాని అంతరం స్వల్పంగానే ఉంది. దీంతో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న తీవ్రమైన పోటీ యథాతథంగా కొనసాగుతోంది. ఈ సంస్థ విక్రయాల వృద్ధికి ప్రధానంగా దాని ాఖఎ శ్రేణి ఊతమిస్తోంది. ఇందులో మహీంద్రా స్కార్పియో, థార్, శఖఎ రేంజ్ వంటి మోడళ్లు అమ్మకాలను ముందుకు తీసుకెళ్తున్నాయి. 4. హ్యుందాయ్ మోటార్స్ అమ్మకాలు: దక్షిణ కొరియా వాహన తయారీ సంస్థ హ్యుందాయ్, ఏప్రిల్ 2026లో దేశీయంగా 51,902 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసి, తన నాలుగవ స్థానాన్ని నిలబెట్టుకుంది. హ్యుందాయ్ క్రెటా, వెన్యూ, ఎక్స్టర్ వంటి కీలక మోడళ్లు కంపెనీ అమ్మకాల గణాంకాలలో కీలక పాత్ర పోషించాయి. అంతేకాకుండా, హ్యుందాయ్ గ్రాండ్ ఱ10 నియోస్, ఱ20 వంటి హ్యాచ్‌బ్యాక్‌లకు ఉన్న గిరాకీ కూడా స్థిరంగా కొనసాగింది.

గత నెలలో, హ్యుందాయ్ వెన్యూ అద్భుతమైన పెర్ఫార్మెన్స్?ను కనబరిచింది. 12,420 యూనిట్లతో హ్యుందాయ్ చరిత్రలోనే అత్యధిక నెలవారీ దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ప్రధానంగా ఈ మోడల్ ఇటీవల పొందిన 5-స్టార్ భారత్ చీజూూ భద్రతా రేటింగ్ కారణంగానే ఇది సాధ్యమైందని హ్యుందాయ్ మోటార్ పేర్కొంది. 5. టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్: టయోటా అమ్మకాల గణాంకాలను క్లావిస్ కూడా మొత్తం విక్రయాలను పెంపొందించడంలో తన వంతు తోడ్పాటును కొనసాగించింది.

## లగేజీ ప్యాకప్.. ఇక చాలురా బాబు ఇంటికెళ్లు




భారత టీ20 జట్టులో స్పిన్ ఆల్‌రౌండర్ స్థానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సుదీర్ఘకాలంగా అవకాశాలు పొందుతున్నా ఆకట్టుకోలేకపోతున్న వాషింగ్టన్ సుందర్ ఫామ్ సెలెక్టర్లకు పెద్ద తలనొప్పిగా మారింది. ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్ తరపున బ్యాటర్‌గా పర్వాలేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం పూర్తిగా తేలిపోయాడు. ఐర్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో బాధ్యతారహితమైన షాట్ ఆడి వికెట్ పారేసుకోవడమే కాకుండా, బౌలింగ్‌లోనూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. 2017లో అరంగేట్రం చేసిన సుందర్, ఇప్పటివరకు 61 అంతర్జాతీయ టీ20లు ఆడినా ఎక్కడా తనదైన ముద్ర వేయలేకపోయాడు. ఈ నేపథ్యంలో 2028 టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ సుందర్ స్థానాన్ని భర్తీ చేయగల ముగ్గురు అద్భుతమైన ఆటగాళ్లపై కన్నేసింది. ఆ ముగ్గురు ఎవరో ఇప్పుడు చూద్దాం.

1. అనుకుల్ రాయ్: దేశీ టోర్నీల సంచలనం.. ఝార్ఖండ్ స్టార్ ఆల్‌రౌండర్ అనుకుల్ రాయ్ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. గత సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో ఏకంగా 18 వికెట్లు పడగొట్టి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు. ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున బౌలింగ్‌తో పాటు అవసరమైనప్పుడు బ్యాట్‌తోనూ మెరుపులు మెరిపించాడు. వాషింగ్టన్ సుందర్ తరహాలోనే స్పిన్ వేయగల, దిగువ వరుసలో వేగంగా పరుగులు రాబట్టగల సామర్థ్యం అనుకుల్ సొంతం. భారత జట్టుకు కావలసిన అసలైన లోయర్-ఆర్డర్ హిట్టర్ మరియు వికెట్ టేకింగ్ ఆప్షన్‌గా అనుకుల్ రాయ్ సరిగ్గా సరిపోతాడు.ఇండియా-ఎ జట్టులో నిలకడగా రాణిస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించిన యువ ఆటగాడు హర్ష్ దూబే. ఇప్పటికే టెస్టు, వన్డే జట్లకు ఎంపికైన ఈ విదర్భ ఆల్‌రౌండర్, టీ20ల్లోనూ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నాడు. ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్ హర్ష్ దూబే ప్రతిభను నమ్మి వరుసగా అవకాశాలు ఇచ్చాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో కేవలం 6.35 ఎకానమీతో బౌలింగ్ చేసి పరుగులను కట్టడి చేయడంలో తనేంటో నిరూపించుకున్నాడు. సుందర్‌కు ప్రత్యామ్నాయంగా సుదీర్ఘకాలం ం సేవలందించగల సత్తా ఈ యువకుడికి ఉంది.

## రూ.1.02 లక్షల లోపు అత్యుత్తమ మైలేజీనిచ్చే స్కూటర్లు



మీరు ప్రయాణానికి సరసమైన, అందమైన, మంచి మైలేజీ ఇచ్చే స్కూటర్ కోసం చూస్తున్నట్లయితే ఇవి తెలుసుకోవాల్సిందే. మార్కెట్లో ఎన్నో స్కూటర్ కంపెనీలు, వందలాది ఎలక్ట్రిక్ వాహనాలు (జుఎలు) ఉండటంతో ప్రతిరోజూ అనేక కొత్త మోడళ్లు పరిచయం అవుతుండటంతో వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. ఇలాంటి వాతావరణంలో మీరు ఆఫీసు ఉపయోగం కోసం ఒక వాహనాన్ని కొనాలని చూస్తున్నారా? అయితే ఈ వాహనాల గురించి తెలుసుకోవాల్సిందే. యమహా ఏరాక్స్ 155: ఇది ప్రస్తుతం భారతీయ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన 'పెర్ఫార్మెన్స్ మ్యాక్సీ స్కూటర్'. దీని ఎక్స్-షోరూమ్ ధర సుమారుగా రూ. 1.43 లక్షల నుండి రూ. 1.46 లక్షల వరకు ఉంటుంది. సొగసైన ట్విన్-ాజుణ హెడ్‌లైట్లు మరియు క్లాసీ ఫ్రంట్ డిజైన్‌తో దీని రూపం చాలా స్పోర్టీగా ఉంటుంది. ఆఫీసుకు వెళ్లేవారు దీనిపై ప్రయాణిస్తున్నప్పుడు దీని పదునైన, ప్రత్యేకమైన రూపం రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది. ఇది 42- 48కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని తెలుస్తోంది. ఈ స్కూటర్‌కు =15లో ఉన్నటువంటి అదే 155ఎఎ, లిక్విడ్-కూల్డ్, 4-వాల్వ్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 14.75 ఎష్ట్రజూ పవర్, 13.9 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ముఖ్య ఫీచర్లలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, సింగిల్-ఛానల్ాాదీూతో కూడిన ఫ్రంట్ డిస్క్ బ్రేకులు, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ కన్సోల్ ఉన్నాయి. దీని పెద్ద 14-అంగుళాల అల్లాయ్ వీల్స్, వెడల్పాటి టైర్లు రైడింగ్ చేసేటప్పుడు అద్భుతమైన స్థిరత్వాన్ని అందిస్తాయి.యమహా ఏరాక్స్ 155: ఇది ప్రస్తుతం భారతీయ యువతలో అత్యంత ప్రజాదరణ పొందిన 'పెర్ఫార్మెన్స్ మ్యాక్సీ స్కూటర్'. దీని ఎక్స్-షోరూమ్ ధర సుమారుగా రూ. 1.43 లక్షల నుండి రూ. 1.46 లక్షల వరకు ఉంటుంది. సొగసైన ట్విన్-ాజుణ హెడ్‌లైట్లు మరియు క్లాసీ ఫ్రంట్ డిజైన్‌తో దీని రూపం చాలా స్పోర్టీగా ఉంటుంది. ఆఫీసుకు వెళ్లేవారు దీనిపై ప్రయాణిస్తున్నప్పుడు దీని పదునైన, ప్రత్యేకమైన రూపం రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరి దృష్టిని నిస్సందేహంగా ఆకర్షిస్తుంది. ఇది 42- 48కిలో మీటర్ల మైలేజీ ఇస్తుందని తెలుస్తోంది. ఈ స్కూటర్‌కు =15లో ఉన్నటువంటి అదే 155ఎఎ, లిక్విడ్-కూల్డ్, 4-వాల్వ్ ఇంజన్‌ను అమర్చారు. ఇది 14.75 ఎష్ట్రజూ పవర్, 13.9 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని ముఖ్య ఫీచర్లలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, సింగిల్-ఛానల్ాాదీూతో కూడిన ఫ్రంట్ డిస్క్ బ్రేకులు, బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ కన్సోల్ ఉన్నాయి. దీని పెద్ద 14-అంగుళాల అల్లాయ్ వీల్స్, వెడల్పాటి టైర్లు రైడింగ్ చేసేటప్పుడు అద్భుతమైన స్థిరత్వాన్ని

బెర్మాన్ స్ట్రీట్ 125: ఇది చాలా సరసమైన 'మాక్సీ-స్టైల్' స్కూటర్. దీని ధర రూ. 1.02 లక్షల నుండి రూ. 1.13 లక్షల మధ్య (ఎక్స్-షోరూమ్) ఉంటుంది. దీని డిజైన్ యూరోపియన్ మాక్సీ స్కూటర్ల నుండి ప్రేరణ పొందింది. ఇందులో పెద్ద విండ్‌స్క్రీన్, వెడల్పాటి ముందు భాగం, సౌకర్యవంతమైన లెగ్‌రూమ్ ఉన్నాయి. ఆఫీస్ బ్యాగులు, ఇతర అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి సీటు కింద 24.6 లీటర్ల పెద్ద స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది లీటర్‌కు 48 నుంచి 50 కిలోమీట్ల వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది మెరుగైన పనితీరును అందించే 124ఎఎ సింగిల్-సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 8.58ూా పవర్, 10.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల నగర ట్రాఫిక్‌లో దీనిని నడపడం సులభం అవుతుంది. దీని ఉన్నత శ్రేణి మోడళ్లలో ఇప్పుడు 4.2-అంగుళాల కలర్ ఎఖీ డిస్‌ప్లే, బ్లూటూత్ టర్న్-బై-టర్న్ నావిగేషన్, కీలెస్ ఇగ్నిషన్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ లీటరుకు సుమారు 55 నుండి 59 కిలోమీటర్ల మంచి మైలేజీని ఇస్తుంది. అందువల్ల ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక పొదుపైన ఎంపిక.

బెర్మాన్ స్ట్రీట్ 125: ఇది చాలా సరసమైన 'మాక్సీ-స్టైల్' స్కూటర్. దీని ధర రూ. 1.02 లక్షల నుండి రూ. 1.13 లక్షల మధ్య (ఎక్స్-షోరూమ్) ఉంటుంది. దీని డిజైన్ యూరోపియన్ మాక్సీ స్కూటర్ల నుండి ప్రేరణ పొందింది. ఇందులో పెద్ద విండ్‌స్క్రీన్, వెడల్పాటి ముందు భాగం, సౌకర్యవంతమైన లెగ్‌రూమ్ ఉన్నాయి. ఆఫీస్ బ్యాగులు, ఇతర అవసరమైన వస్తువులను నిల్వ చేయడానికి సీటు కింద 24.6 లీటర్ల పెద్ద స్టోరేజ్ స్పేస్ ఉంటుంది. ఇది లీటర్‌కు 48 నుంచి 50 కిలోమీట్ల వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇది మెరుగైన పనితీరును అందించే 124ఎఎ సింగిల్-సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 8.58ూా పవర్, 10.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల నగర ట్రాఫిక్‌లో దీనిని నడపడం సులభం అవుతుంది. దీని ఉన్నత శ్రేణి మోడళ్లలో ఇప్పుడు 4.2-అంగుళాల కలర్ ఎఖీ డిస్‌ప్లే, బ్లూటూత్ టర్న్-బై-టర్న్ నావిగేషన్, కీలెస్ ఇగ్నిషన్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్ లీటరుకు సుమారు 55 నుండి 59 కిలోమీటర్ల మంచి మైలేజీని ఇస్తుంది. అందువల్ల ఇది రోజువారీ ఉపయోగం కోసం ఒక పొదుపైన ఎంపిక.

## వాడిని నమ్మితే ఇజ్జత్ పాయే

టీ20 ప్రపంచకప్ గెలిచిన అహంకారంతో ఐర్లాండ్ గడ్డపై అడుగుపెట్టిన టీమిండియాకు తొలి మ్యాచ్‌లోనే ఘోర పరాభవం ఎదురైంది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తిగా విఫలమై 34 పరుగుల తేడాతో ఐర్లాండ్ చేతిలో చారిత్రాత్మక ఓటమిని చవిచూసింది. ఈ ఘోర పరాజయం తర్వాత భారత నయా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పందిస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.పిచ్ 180 పరుగులది కాదు.. బౌలర్లే సర్వనాశనం చేశారు..!మ్యాచ్ ముగిసిన అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ తమ ఓటమికి ప్రధాన కారణం బౌలింగ్ వైఫల్యమేనని కుండబద్దలు కొట్టాడు. ఈ పిచ్ అంత పెద్ద స్కోరుకు అనుకూలమైనది కాదని, పక్కా ప్రణాళికలు లేకుండా బౌలింగ్ చేయడం వల్లే ఐర్లాండ్ భారీ స్కోరు సాధించిందని అన్నాడు. ఈ పిచ్‌పై 140 కంటే ఎక్కువ పరుగులు సాధించడం చాలా కష్టమని, బౌలర్లు క్రమశిక్షణ తప్పడం వల్లే చేతులు ఎత్తేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడుపవర్‌ప్లేలో బౌలర్లు బాగానే రాణించి రెండు వికెట్లు తీసినప్పటికీ, మిడిల్ ఓవర్లలో (మధ్య ఓవర్లలో) ప్రణాళికలను సరిగ్గా అమలు చేయలేకపోయామని అయ్యర్ అంగీకరించాడు. గ్రౌండ్ బౌండరీలు చిన్నగా ఉన్నాయని తెలిసి కూడా స్ట్రైట్ షాట్లు ఆడేలా బౌలర్లు బంతులు వేశారని, దానిని ఐర్లాండ్ బ్యాటర్లు పూర్తిగా అనుకూలంగా మార్చుకుని పరుగులు రాబట్టారని అసహనం వ్యక్తం చేశాడు. ఐర్లాండ్‌ను 140 పరుగులకే కట్టడి చేసి ఉంటే లక్ష్యాన్ని సులువుగా ఛేదించేవాళ్లమని అభిప్రాయపడ్డాడు.ప్రసిద్ధ్ కృష్ణ, సుందర్ చెత్త బౌలింగ్.. సగం స్కోరు వీళ్లదే..!టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు 9 వికెట్లు కోల్పోయి 182 పరుగుల భారీ స్కోరు చేసింది. ఐర్లాండ్ కెప్టెన్ లోర్కాన్ టక్కర్ 36 బంతుల్లో 50 పరుగులతో చెలరేగాడు. భారత బౌలర్లలో ఇద్దరు ప్లేయర్లు దారుణంగా విఫలమై జట్టు ఓటమిని శాసించారు. పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ తన నాలుగు ఓవర్ల కోటాలో ఏకంగా 57 పరుగులు సమర్పించుకోగా, స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ వేసిన ఒకే ఒక్క ఓవర్లో ఐర్లాండ్ బ్యాటర్లు 19 పరుగులు పిండుకున్నారు. ఐర్లాండ్ చేసిన మొత్తం స్కోరులో దాదాపు సగం పరుగులు ఈ ఇద్దరి బౌలింగ్ లోనే రావడం గమనార్హం.ఇది కూడా చదవండి: కెప్టెన్‌గా తొలి మ్యాచ్.. ఆ చెత్త లిస్ట్‌లో నంబర్ 1గా శ్రేయాస్.. నెక్ట్స్ పేరు చూస్తే ఫ్యాన్స్ హర్ట్ అవ్వాల్సిందే?అభిషేక్ శర్మ ఒంటరి పోరాటం.. మిగతా వారంతా




అట్టర్ ఫ్లాప్..!

183 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. మొదటి ఓవర్లో 16 పరుగులు వచ్చినప్పటికీ, రెండో ఓవర్ తొలి బంతికే సంజూ శాంసన్ (5) అవుట్

## బంగారం ధరలు మరోసారి ఢమాల్..



బంగారం కొనుగోలు చేసేవారికి భారీ ఊరట. గోల్డ్ రేట్లు స్వల్పంగా పడిపోయాయి. ఇరాన్-అమెరికా శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాక గోల్డ్ రేట్లు డౌన్ అవుతున్నాయి. గత వారంలో భారీగా కుప్పకూలగా.. ఈ వారం ప్రారంభంలో కూడా కుప్పకూలాయి. సోమవారం పసిడి ధరలు స్వల్పంగా పతనమయ్యాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచుతున్నట్లు ప్రకటించడంతో బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్ మొదలైన క్రమంలో ధరలు తగ్గడంతో కొనుగోలుదారులు ఎగిరి గంతేస్తున్నారు. సోమవారం దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం.బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..?

-దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,33,890 దగ్గర ట్రేడవుతోంది.

-హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,33,890గా ఉంది.

-చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,48,360 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు ర.1,35,990గా ఉంది.

-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,33,890 వద్ద ట్రేడవుతోంది.

-దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,220 వద్ద కొనాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,34,040 వద్ద ట్రేడవుతోంది

-ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,070 వద్ద ట్రేడవుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,33,890గా ఉంది.

సిల్వర్ రేట్లు ఎలా..?

-ముంబైలో కేజీ సిల్వర్ ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోంది

-హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.2,54,900గా ఉంది

-చెన్నైలో కేజీ సిల్వర్ ధర రూ.2,54,900 వద్ద ట్రేడవుతోంది

-బెంగళూరులో కేజీ వెండి ధర రూ.2,49,900 వద్ద కొనసాగుతోంది.

## సచిన్ రికార్డ్ బ్రేక్ చరిత్ర సృష్టించిన హిట్‌మ్యాన్.




ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సరికొత్త రికార్డు నెలకొల్పాడు. లిస్ట్-ఎ ( క్రికెట్‌లో 14,000 పరుగుల మైలురాయిని దాటి.. ఈ ఘనత సాధించిన ఐదో భారతీయ బ్యాటర్‌గా చరిత్ర పుటల్లోకెక్కాడు. లక్నో వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తన ట్రేడ్‌మార్క్ సిక్సర్‌తో రోహిత్ ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకోవడం విశేషం.లక్నోలోని ఏకానా ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఖ్ఘుఎఅబఎ) వేదికగా బుధవారం ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో రోహిత్ శర్మ మరో సంచలన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తిరుగులేని ఓపెనర్‌గా గుర్తింపు తెచ్చుకున్న రోహిత్.. వన్డే, డొమెస్టిక్ వన్డేలతో కూడిన 'లిస్ట్-ఎ' క్రికెట్‌లో ఏకంగా 14 వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. ఈ అద్భుతమైన ఫీట్ సాధించిన ఐదో ఇండియన్ బ్యాటర్‌గా రోహిత్ రికార్డు సృష్టించాడు.ట్రేడ్‌మార్క్ సిక్సర్‌తో హిట్‌మ్యాన్ మార్క్ రికార్డు..ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ తనదైన శైలిలో సిక్సర్ బాది 14,000 పరుగుల క్లబ్‌లోకి అడుగుపెట్టాడు. ఇన్నింగ్స్ 4వ ఓవర్ మూడో బంతికి ఆఫ్ఘన్ బౌలర్ మహ్మద్ సలీమ్ సఫీ వేసిన 141.3 కిలోమీటర్ల వేగంతో కూడిన షార్ట్ పిచ్ డెలివరీని రోహిత్ అంతే వేగంగా అంచనా వేశాడు. తన ఫేవరెట్ 'పుల్ షాట్' (ాబశ్రీశ్రీ ాష్ట్రశ్రీ) తో మిడ్-వికెట్ మీదుగా బంతిని బౌండరీ అవతలికి తరలించాడు. ఈ సిక్సర్‌తో స్టేడియం మొత్తం మారుమోగిపోగా, రోహిత్ కెరీర్‌లో మరో సువర్ణ అధ్యాయం లిఖించబడింది.సచిన్ రికార్డు బద్దలు.. కోహ్లీ తర్వాత రోహితే..!

లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 14 వేల పరుగులు పూర్తి చేసిన రెండో భారతీయ బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. కేవలం 345 ఇన్నింగ్స్‌ల్లోనే రోహిత్ ఈ ఘనత సాధించగా.. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ (348 ఇన్నింగ్స్‌లు) రికార్డును ఆయన బద్దలు కొట్టాడు. ఈ జాబితాలో రన్ మెషీన్ విరాట్ కోహ్లీ 290 అగ్రస్థానంలో ఉన్నాడు.సచిన్ టెండూల్కర్: 21,999 పరుగుల

మ్యాచ్ విశేషాలు.. పవర్‌ప్లేలో భారత్ హవా.. ఈ మ్యాచ్ కోసం భారత జట్టు మూడు మార్పులతో బరిలోకి దిగింది. యువ ఫాస్ట్ బౌలర్ ప్రిన్స్ యాదవ్ ఈ మ్యాచ్‌తో వన్డే అరంగేట్రం (ఐవఎబ్) చేయగా.. కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్ తిరిగి ప్లేయింగ్ ఎలెవెన్‌లోకి వచ్చారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను అవుట్ చేయడం ద్వారా ఆఫ్ఘన్ బౌలర్ మహ్మద్ సలీమ్ సఫీ తన కెరీర్‌లో మెయిడెన్ వన్డే వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో నంగ్యాలియా ఖరోటే అద్భుతమైన క్యాచ్‌తో జైస్వాల్‌ను పెవిలియన్

## ఒక్కో సిలిండర్‌పై డెలివరీ బాయ్‌కు కమిషన్ ఎంతో తెలుసా



ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ మీరు ఆన్‌లైన్‌లో బుక్ చేయగానే.. డెలివరీ బాయ్ మీ ఇంటికి డోర్ డెలివరీ చేస్తాడు. డెలివరీ బాయ్‌కు మీరు టిప్ రూపంలో ఎంతోకొంత ఇస్తూ ఉంటారు. రూల్స్ ప్రకారం డెలివరీ బాయ్‌కు అదనంగా ఎటువంటి రుసుం ఇవ్వాల్సిన పని లేదు. మీరు చెల్లించే బిల్లులోనే డెలివరీ ఛార్జీలు కలిపి ఉంటాయి. అయినా డెలివరీ బాయ్ డిమాండ్ చేయడంతో చాలామంది అదనంగా ఇస్తూ ఉంటారు. అయితే మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? డెలివరీ బాయ్‌కు జీతం ఎంత ఉంటుంది..? ఒక్కో గ్యాస్ డెలివరీ చేసినందుకు ఎంత కమిషన్ వస్తుంది? ఒక్కో సిలిండర్‌పై గ్యాస్ ఏజెన్సీకి ఎంత కమిషన్ వస్తుంది..? అనే విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

డెలివరీ బాయ్‌కు కమిషన్ ఎంత..?

గ్యాస్ సిలిండర్ ఇంటింటికి డెలివరీ చేసే కార్మికులకు ప్రాథమిక జీతంతో పాటు ప్రతి సిలిండర్ డెలివరీపై కమీషన్ వస్తుంది. ఇక గ్యాస్ ఏజెన్సీలు కూడా అమ్మిన ప్రతి సిలిండర్‌పై స్థిరమైన కమీషన్ ఉంటుంది. డెలివరీ కార్మికులకు ఒక్కో సిలిండర్ డెలివరీపై సుమారు రూ.20 నుండి రూ.30 వరకు కమీషన్ ఉంటుంది. ఎక్కువ సిలిండర్లు డెలివరీ చేస్తే కమిషన్ కూడా పెరుగుతుంది. డెలివరీ చేసేవారికి గ్యాస్ ఏజెన్సీ నుండి నెలకు రూ.5 వేల నుండి రూ. 10 వేల వరకు జీతం ఉంటుంది. ఇక ప్రతీ సిలిండర్ డెలివరీపై వచ్చే సంపాదన చూస్తే.. నెలవారీ ఆదాయం సాధారణంగా రూ.15 వేల నుండి రూ.25 వేల మధ్య ఉంటుంది. రోజుకు సగటున సుమారు 25 నుండి 40 సిలిండర్లను డెలివరీ చేస్తారు. దీంతో రోజువారీ సంపాదన రూ.700 నుండి రూ.వెయ్యి వరకు ఉంటుంది.గ్యాస్ ఏజెన్సీలకు కమిషన్ ఎంత..?

గ్యాస్ ఏజెన్సీలు లేదా పంపిణీదారులు విక్రయించే ప్రతి ప్రామాణిక 14.2-కేజీల గృహ వినియోగ ఎల్‌పిజి సిలిండర్‌పై సుమారు రూ.73.8 కమీషన్ వస్తుంది. ఈ మొత్తాన్ని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఏజెన్సీకి నిర్ణయిస్తాయి. ఈ కమిషన్ వినియోగదారులు చెల్లించే ధరలో చేర్చబడుతుంది. 5 కేజీల గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్‌పై గ్యాస్ ఏజెన్సీలు సుమారుగా రూ.36.54 సంపాదిస్తాయి. 14.2 కేజీల ఎల్పీజీ సిలిండర్‌పై వారికి లభించే కమీషన్‌లో దాదాపు సగంగా చెప్పవచ్చు. ఇలా గ్యాస్ డెలివరీ బాయ్, గ్యాస్ ఏజెన్సీలకు ప్రతీ సిలిండర్ డెలివరీపై

## ఆ హీరోతో నటించాలంటే చాలా భయమేసింది



టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ ఇప్పుడు చాలా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్, రాబోయే ప్రాజెక్టులు, వివిధ సహనటులతో కలిసి పనిచేసిన అనుభవాలపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ప్రధానంగా, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ తో తన తొలి సినిమా షూటింగ్ అనుభవం గురించి ఆమె మాట్లాడారు.ప్రస్తుతం నాభా నటేష్ నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ కథ తనని ఎంతగానో ఆకట్టుకుందని, పాత జానపద కథలను, ఫెయిరీ టేల్స్ ను గుర్తుచేస్తుందని ఆమె తెలిపారు. గతంలో ఏ చిత్రంలోనూ అన్వేషించని కొన్ని అంశాలను నాగబంధం ద్వారా చూపించనున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ చిత్రంతో పాటు స్వయంభు అనే మరో ఫాంటసీ చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు. నాగబంధం కన్నా ముందే స్వయంభుకు సంతకం చేశానని, మైథలాజికల్ లేదా పీరియాడిక్ స్పేస్ లో తనకు అదే తొలి అనుభవమని నాభా నటేష్ వివరించారు. ప్రస్తుతం నాభా నటేష్ నాగబంధం అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ కథ తనని ఎంతగానో ఆకట్టుకుందని, పాత జానపద కథలను, ఫెయిరీ టేల్స్ ను గుర్తుచేస్తుందని ఆమె తెలిపారు. గతంలో ఏ చిత్రంలోనూ అన్వేషించని కొన్ని అంశాలను నాగబంధం ద్వారా చూపించనున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ చిత్రంతో పాటు స్వయంభు అనే మరో ఫాంటసీ చిత్రంలో కూడా ఆమె నటిస్తున్నారు. నాగబంధం కన్నా ముందే స్వయంభుకు సంతకం చేశానని, మైథలాజికల్ లేదా పీరియాడిక్ స్పేస్ లో తనకు అదే తొలి అనుభవమని నాభా నటేష్ వివరించారు.స్వయంభు సెట్స్ లోకి అడుగుపెట్టినప్పుడు, కాస్ట్యూమ్స్ ధరించినప్పుడు టైమ్ ట్రావెల్ చేసిన భావన కలిగిందని, ఆ వాతావరణం చాలా అందంగా ఉందని

## ఈ సినిమా చివరి 20 నిమిషాలు నాకు మళ్లీ మళ్లీ చూడాలని పిస్తుంటుంది



సూపర్ హీరో తేజ సజ్జ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హనుమాన్. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పై కె.నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా 2024లో విడుదలై రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో పాన్ ఇండియా ఘన విజయాన్ని సాధించింది. ఈ చిత్రాన్ని జూన్ 25న 3ఙలో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ 3ఙ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హనుమాన్ 3ఙ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ.. మా నిర్మాతలు నిరంజన్ రెడ్డి గారు, చైతన్య రెడ్డి గారు చాలా ప్యాషనేట్‌గా తెలుగు ప్రేక్షకులకు కొత్త టెక్నాలజీతో మంచి సినిమా చూపించాలని భావించి హనుమాన్ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పుడు హనుమాన్ 3ఙ రూపంలో వస్తోంది. దయచేసి మీరందరూ జూన్ 25న థియేటర్లకు వచ్చి సినిమా చూడండి. ఈ సినిమాలో చివరి 20 నిమిషాలు నాకు మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తుంటుంది. హనుమంతుడు నా బెస్ట్ ఫ్రెండ్. ఆయనను మళ్లీ ప్రత్యక్షంగా చూసిన ఫీలింగ్ ఈ సినిమా ఇస్తుంది. అందరూ కలిసి జూన్ 25న థియేటర్లకు రండి. ఈ సినిమాకు పనిచేసిన ప్రశాంత్ వర్మ గారు, తేజ , అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ సినిమాను కుటుంబ సమేతంగా చూడొచ్చు. టీమ్ మొత్తానికి నా శుభాకాంక్షలు అని అన్నారు.సూపర్ హీరో తేజ సజ్జ మాట్లాడుతూ.. నేను కూడా మీతో పాటు ఇప్పుడే మొదటిసారి ఈ 3ఙ ట్రైలర్‌ను చూశాను. నిరంజన్ గారు, చైతన్య గారు ఎంతో కష్టపడి దీనిని సిద్ధం చేశారు. ఇప్పటివరకు వారు పడిన శ్రమ ఎంత గొప్పదో ఇప్పుడు అర్థమైంది. 3ఙ చాలా అద్భుతంగా వచ్చింది. ఇది అందరినీ ఎంతగానో అలరిస్తుందని ఆశిస్తున్నాను. నేనూ మీలాగే మళ్లీ థియేటర్లలో ఈ సినిమాను 3ఙలో చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఈ టీమ్‌ను మళ్లీ కలవడం ఒక రీయూనియన్‌లా అనిపించింది. ఎంతో పుణ్యం చేసుకుంటే గానీ ఇలాంటి సినిమా దొరకదు. అలాంటి సినిమాలో నటించే అవకాశం రావడం, ప్రేక్షకుల ప్రేమాభిమానాలు పొందడం నా అదృష్టం. సాయి దుర్గ తేజ్ గారు, నిరంజన్ గారి కాంబినేషన్‌లో వస్తున్న సంబరాల ఏటిగట్టు చిత్రానికి ఆల్ ది బెస్ట్. ఆ సినిమాపై ఇప్పటికే మంచి క్రేజ్ ఉంది. జూన్ 25న హనుమాన్ 3ఙ విడుదలవుతోంది. అందరూ

## డైరెక్టర్ లవర్ చెప్పిందని నా సీన్స్ తగ్గించే-శారు.



పూనమ్ కౌర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చేసింది కొన్ని సినిమాలే అయినా తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటుంది పూనమ్ కౌర్. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తన సినీ జీవితానికి సంబంధించిన అనేక తెలియని కోణాలను, వ్యక్తిగత ఆకాంక్షలను పంచుకుంది పూనమ్ కౌర్. నటన రంగంలోకి అనుకోకుండా వచ్చినట్లు తెలిపిన పూనమ్, తన అసలు లక్ష్యాలు, బాలీవుడ్‌లో ఎదురైన చేదు అనుభవాలు, ప్రముఖులతో సమావేశాలు, ఒక సినిమా గురువుతో జరిగిన విచిత్ర సంభాషణ గురించి పంచుకుంది. పూనమ్ కౌర్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే సినిమాలపై పెద్దగా ఆసక్తి చూపలేదని తెలిపింది. తన తల్లి పడిన కష్టాలను చూసి, కపిల్ సిబల్ లేదా రామ్ జేర్ మలానీ వంటి ప్రభావవంతమైన లాయర్‌గా మారాలని కలలు కన్నానని ఆమె తెలిపింది.ఒకానొక సందర్భంలో తాను నివసిస్తున్న భవనం తన తండ్రిది అని, ఆయన మరణానంతరం తన తల్లి ఆస్తి కోసం ఏడేళ్లపాటు పోరాడారని గుర్తుచేసుకుంది. లాయర్ కావడానికి ఎన్ఐఎఫ్‌టీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ), నాల్సార్ (నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్) ప్రవేశ పరీక్షలు రాశానని, నాల్సార్‌లో అవకాశం వస్తే సినిమా వైపు వచ్చేదాన్ని కాదని ఆమె స్పష్టం చేశారు. నటనను తాను కేవలం “పార్ట్-టైమ్ జాబ్” లాగానే చూశానని చెప్పుకొచ్చింది. అలాగే పూనమ్ కౌర్ బాలీవుడ్‌లో తన మొదటి సినిమా అనుభవాన్ని పంచుకుంది. ఒక పెద్ద ఖాన్ బంధువు తీస్తున్న సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది.అయితే, షూటింగ్ సమయంలో తనకు జరిగిన అవమానాలను ఆమె చెప్పుకొచ్చింది. కావాలనే తన సన్నివేశాలను తగ్గించడం, తన మేకప్‌ను మార్చడం, ఒక ప్రత్యేక నటి (దర్శకుడి ప్రియురాలు)కి అనుకూలంగా వ్యవహరించడం వంటివి జరిగాయని ఆమె తెలిపింది. పది రోజుల షూటింగ్ ఆగిపోయిన తర్వాత, దర్శకుడి తీరును నిరసిస్తూ ఆమె ఆ సినిమా నుంచి బయటకు వచ్చేశా.. ఆ సినిమా వివేక్ అగ్నిహోత్రికి చెందినదని ఆమె తెలిపింది. ఆ సమయంలో

## నాకు చాలాఇష్టమైన హీరోయిన్ ఆమె



ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. శకుని పాత్రను “అనుకూల శత్రువు”గా వివరిస్తూ, అతనిలోని సంక్లిష్టతను తెలియజేశారు. కౌరవులతో ఉంటూనే వారి నాశనాన్ని కోరుకున్న శకుని, తన సోదరుల మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని దృఢంగా నిశ్చయించుకున్నాడని అన్నారు. తన తండ్రి వెన్నుముకతో పాచికలు తయారుచేసి, వాటితో కౌరవ సంహారాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ పాత్రలో ఉన్న కఠినత్వం, ఆవేశం, అంతర్గత సంఘర్షణ దానిని ఒక చిరస్మరణీయ మైన పాత్రగా నిలుపుతుందని వివరించారు. సినీ రంగంలో శకుని పాత్రధారణ గురించి మాట్లాడుతూ, ముదిగొండ లింగమూర్తి ,చిలకలపూడి సీతారామాంజనేయులు (జూ=) మధ్య జరిగిన ఒక ఆసక్తికరమైన సంఘటనను ఉదహరించారు. ఖఎ రెడ్డి శకుని పాత్ర కోసం తొలుత ముదిగొండ లింగమూర్తి పేరును సూచించినప్పటికీ, చివరికి జూ= ని ఎంచుకున్నారు. జూ= లో “కొంచెం ఎంటర్టైన్మెంట్” కూడా ఉందని, అది శకుని పాత్రకు మరింత మెరుగులు దిద్దుతుందని కెవీ రెడ్డి అభిప్రాయపడినట్లు తెలిపారు. ఇది అప్పటి దర్శకుల వృత్తి నైపుణ్యం, వారి దూరదృష్టిని తెలియజేస్తుంది. ముదిగొండ లింగమూర్తి త్యాగయ్య, వేమన, పోతన, మహామంత్రి తిమ్మరుసు వంటి ఎన్నో గొప్ప పాత్రలను పోషించిన మహానటుడని, కెవీ రెడ్డికి రైట్ హ్యాండ్ అని కూడా ఈ సందర్భంలో ప్రస్తావించారు.అలాగే తనకు ఇష్టమైన హీరోయిన్ అలనాటి దిగ్గజ నటి రేఖ అని అన్నారు. ఆమె పట్ల ఉన్న విశేష ఆరాధనను, గౌరవాన్ని వెల్లడించారు. ఆమెను ఒక “గొప్ప తత్వవేత్త”గా వర్ణిస్తూ, ఆమె జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని లోతుగా విశ్లేషించారు. రేఖపై రాసిన కవితను పఠిస్తూ, ఆమె కళ్ళు “కామసూత్ర కాసారం” , “కరుణారస సాగరం” అని వర్ణించారు. ఆమె గుండెల్లో “కుతకుతలాడుతున్న లావా” ఉందని, చీకటిని పాయలుగా దువ్వి వేసినట్టున్న ఆమె “కృష్ణవేణి వంటి జడ”ను, దాని చివర వేలాడే “ప్రేక్షక హృదయాలు లాంటి జడగంటలు” గురించి వివరించారు. ఆమె చూపు మార్మికంగా, నవ్వు నర్మగర్భంగా, మాట తాత్వికంగా, మనిషి సామాన్యంగా ఉంటుందని తెలిపారు.రేఖ జీవితంలో ఎదుర్కొన్న బాధలు, ఆమెలోని తత్వజ్ఞానం ఆమె లోతుగా విశ్లేషించారు. రేఖపై రాసిన కవితను పఠిస్తూ, ఆమె కళ్ళు “కామసూత్ర కాసారం” , “కరుణారస సాగరం” అని వర్ణించారు. ఆమె గుండెల్లో ఇంటర్వ్యూలలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయని, సత్యాన్ని భరించలేని ప్రపంచం కవిత్వాన్ని ఆస్వాదిస్తుందని, అబద్ధం కాబట్టి అని తెలిపారు.. భారత చలనచిత్ర వధూటి నుదుట నల్లని నామం రేఖ అని పేర్కొంటూ, ఆమె అనామిక ప్రేమికుల్లో తాను ఒకడినని స్పష్టం చేశారు.

## పెళ్లిపై తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పిన నందిని రెడ్డి..



తెలుగు సినీ దర్శకురాలు నందిని రెడ్డి ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్, వ్యక్తిగత జీవితంపై అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన మొదటి సినిమా అలా మొదలైంది స్క్రిప్ట్ చెప్పే సమయం నుంచి విడుదలకు దాదాపు ఆరేళ్ల సమయం పట్టిందని, ఈ కాలం తన జీవితంలో అత్యంత కష్టమైన దశ అని ఆమె పేర్కొన్నారు. తన స్నేహితులు డాక్టర్లుగా స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న సమయంలో తాను మాత్రం సినిమా కోసం పోరాడాల్సి వచ్చిందని, అప్పుడప్పుడు తాను తప్పు చేశానా అని కూడా అనిపించేదని నందిని రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడినప్పుడు, స్నేహితులు బిల్లులు కట్టేవారని, తాను పాకెట్ మనీ కోసం వరల్డ్ స్పేస్ కంపెనీలో రేడియో జాకీగా పనిచేసినట్లు తెలిపారు. అప్పుడు నెలకు 20,000 రూపాయలు వచ్చేదని, వాటితో తన టూ-వీలర్ పెట్రోల్ ఖర్చులు పోగా, కొంత మిగిలేదని వివరించారు. అలా మొదలైంది సినిమా కోసం మొదట 5 లక్షల రూపాయలు రెమ్యునరేషన్‌గా ఇచ్చారని, తరువాత తమిళ రైట్స్ అమ్ముడయ్యాక 20 లక్షలు అదనంగా లభించాయని ఆమె చెప్పారు. ఈ డబ్బుతో తన తల్లి పదేళ్ల పాత అప్పును తీర్చినట్లు నందిని రెడ్డి తెలిపారు. అప్పట్లో రౌడీ షీటర్లు ఇంటికి వచ్చి బెదిరించేవారని, సినిమా రిలీజ్ అయిన తర్వాత డబ్బు ఇస్తానని నమ్మకంగా చెప్పి వారిని పంపించేసి, సినిమా హిట్ అయ్యాక నిర్మాత దాము గారి నుంచి డబ్బు తీసుకొని అప్పు తీర్చినట్లు వివరించారు.

## ఆ స్టార్ హీరోయిన్ ఈ సీరియల్ నటి వదినా..



బుల్లితెరపై సీరియల్స్ ద్వారా తనదైన ముద్ర వేసిన నటి సుజిత. తెలుగు, తమిళం భాషలలో పలు సీరియల్స్ చేసిన ఆమె.. వదినమ్మగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. ఇందులో తన సహజ నటనతో కట్టిపడేసింది. నిజానికి సుజిత.. చైల్డ్ ఆర్టిస్టుగా సినిమాల్లోకి అడుగుపెట్టింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన పసివాడి ప్రాణం సినిమాలో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. చిరంజీవి నటించిన జై చిరంజీవా మూవీలో చిరు చెల్లిగా కనిపించింది. ప్రస్తుతం తమిళంలో పలు సీరియల్స్ చేస్తూ బిజీగా ఉంది. కానీ ఇప్పుడు సుజిత బ్యాగ్రౌండ్ గురించి సోషల్ మీడియాలో తెగ చర్చ నడుస్తుంది. ఆమె అన్న ఇండస్ట్రీలో ఫేమస్ డైరెక్టర్ అని మీకు తెలుసా.. ?.. అవును.. సుజిత అన్న పేరు సూర్య కిరణ్. ఇటీవలే సూర్య కిరణ్ అనారోగ్య సమస్యలతో మరణించారు.

దర్శకుడు సూర్య కిరణ్ భార్య ఒకప్పటి హీరోయిన్ కళ్యాణి. వీరిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కానీ కొన్నేళ్లకే ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకున్నారు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సుజిత మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే తన అన్నా, వదిన విడిపోయారని తెలిపింది సుజిత. విడాకుల తర్వాత కళ్యాణి సినిమాలకు, సోషల్ మీడియాకు దూరంగా ఒంటరిగా ఉంటున్నారు. కానీ ఒకప్పుడు తెలుగులో ఆమె ఫేమస్ హీరోయిన్. 2000వ దశకంలో హోమ్లీ హీరోయిన్

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com